RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక









ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 317, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శుక్రవారం - 20 - ఫిబ్రవరి - 2026 , వెల రూ.5/-

## త్వరలో మరో డీఎస్సీ ప్రకటిస్తాం

సమగ్రశిక్ష ప్రాజెక్టు ఉద్యోగుల వేతనాల పెంపుదలపై చర్చిస్తామన్న మంత్రి



హైదరాబాద్: త్వరలో డీఎస్సీని ప్రకటిస్తామని, అలాగే సమగ్రశిక్ష ప్రాజెక్టు ఉద్యోగుల వేతనాల పెంపుదలపై బోర్డు సమావేశంలో చర్చిస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. మిగతా..2లో

## రూ.10 లక్షల కోట్ల పెట్టుబడి...
## ఏఐ రంగంలో రిలయన్స్ గ్రూప్ సంచలనం




ఏఐ రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడి పెట్టనున్న జియో-రిలయన్స్

వచ్చే ఏడేళ్లలో ఈ భారీ పెట్టుబడిని పెట్టనున్నట్లు ముకేశ్ అంబానీ వెల్లడి

## కొత్త పార్టీకి ముహూర్తం ఖరారు
### ఎక్కడి నుంచి పోటీ చేస్తానంటే.. కవిత కీలక ప్రకటన



హైదరాబాద్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక ప్రకటన చేశారు. కొత్త పార్టీని ఏర్పాటు చేస్తున్నామని, మే నెల మొదటి వారంలో ముహూర్తం చూసుకుని పార్టీని ప్రకటిస్తామని తెలిపారు. మిగతా..2లో

## కర్నూలు క్లస్టర్ వర్సిటీని పూర్తి చేస్తాం

అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తి చేయాలని కోరిన పాణ్యం ఎమ్మెల్యే



క్లస్టర్ యూనివర్సిటీకి రూ.139 కోట్లు మంజూరు కాగా రూ.55 కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి వెల్లడి

వచ్చే విద్యా సంవత్సరం నాటికి పూర్తి చేస్తామన్న మంత్రి నారా లోకేశ్

అమరావతి: కర్నూలు క్లస్టర్ యూనివర్సిటీకి సంబంధించి రూ.139 కోట్లు మంజూరు కాగా, అందులో 'రూసా' పథకం కింద రూ.55 కోట్లు ఇప్పటికే ఖర్చు చేశామని ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. బ్యాలెన్స్ పనులు వచ్చే విద్యా సంవత్సరంలో పూర్తి చేసేందుకు చర్యలు మిగతా..2లో

# ఈ నెల 26 నుంచి తెలంగాణ
# అసెంబ్లీ సమావేశాలు

### తెలంగాణ రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలకు రంగం సిద్ధమైంది

ఫిబ్రవరి 28వ తేదీన బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది తెలంగాణ ప్రభుత్వం

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలను 10 నుంచి 15 రోజుల పాట నిర్వహించే యోచనలో ఉంది రేవంత్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలకు రంగం సిద్ధమైంది. ఈనెల 26వ తేదీ నుంచి తెలంగాణ అసెంబ్లీ సమాశాలు ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ఫిబ్రవరి 28వ తేదీన బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది తెలంగాణ ప్రభుత్వం. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలను 10 నుంచి 15 రోజుల పాట నిర్వహించే యోచనలో ఉంది రేవంత్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం. దీనిలో భాగంగా బడ్జెట్‌కు సంబంధించి ఆర్థిక శాఖ తుది మెరుగులు దిద్దుతోంది. ఆర్థికశాఖ మల్లు భట్టి విక్రమార్క. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్‌ను ఈనెల 28వ తేదీన అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్నారు. గత బడ్జెట్ కంటే ఈసారి కేటాయింపులు భారీగా ఉండే అవకాశం ఉందని సమాచారం. ముఖ్యంగా సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల కల్పనకు ఈ బడ్జెట్లో పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది.

## మంచి ఫలితాలు సాధించారు

- ఢిల్లీలోని ఖర్గే నివాసంలో సమావేశమైన తెలంగాణ కాంగ్రెస్ నాయకులు
- భవిష్యత్తు కార్యాచరణపై చర్చించినట్లు తెలిపిన మల్లికార్జున ఖర్గే



- సమానత్వంతో కూడిన తెలంగాణ నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని ఉద్ఘాటన

"తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. సీఎం, మంత్రులు, నాయకులతో సమగ్ర సమీక్ష నిర్వహించాం. సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, అందరికీ న్యాయం చేయడంతో పాటు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నాం. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం" అని ఖర్గే పేర్కొన్నారు. మిగతా..2లో




### హెరిటేజ్, ఇందాపూర్ డెయిరీ..
## అసలు రహస్యమిది

- చంద్రబాబు అధికారంలో ఉండగా టీటీడీ నెయ్యి వ్యవహారాల్లోకి ఇందాపూర్ డెయిరీ ఎంటర్ అయ్యింది
- 2014 నుంచి చూస్తే వీరి బండారం బయటపడుతుందన్నారు
- 2015లో రూ.278కే ఇందాపూర్ డెయిరీ నెయ్యి సరఫరా చేసింది

తాడేపల్లి: హెరిటేజ్, ఇందాపూర్ డెయిరీ నెయ్యి సరఫరాపై వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు అధికారంలో ఉండగా టీటీడీ నెయ్యి వ్యవహారాల్లోకి ఇందాపూర్ డెయిరీ ఎంటర్ అయ్యిందని తెలిపారు. మిగతా..2లో

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి
## కేటీఆర్ బహిరంగ లేఖ

### గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పించాలన్న బీఆర్ఎస్

రాబోయే బడ్జెట్‌లో హామీల అమలుకు నిధులు కేటాయించాలని డిమాండ్

ఆరు గ్యారెంటీలు సహా 95 శాతం హామీలు పెండింగ్‌లో ఉన్నాయని విమర్శ

నిధులు కేటాయించకపోతే ప్రజలతో కలిసి ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరిక




హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సగం పదవీకాలం పూర్తికావస్తున్న మిగతా..2లో

### ఇది బాబు భజన..
## అన్నీ తప్పుడు లెక్కలే

- ఏపీ బడ్జెట్ అబద్ధాలు, తప్పుడు లెక్కలమయం అని జగన్ విమర్శ
- సూపర్ సిక్స్ హామీలను గాలికి వదిలేశారని ప్రభుత్వంపై ఆరోపణ




అమరావతి: వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఇది ప్రజల బడ్జెట్ కాదని, కేవలం చంద్రబాబు భజన, తప్పుడు లెక్కలతో నిండిన మోసపూరిత పత్రమని ఆయన అభివర్ణించారు. మిగతా..2లో

## విద్య, ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం

యుద్ధ ప్రాతిపదికన హాస్టల్ భవనాల మరమ్మతులు చేపట్టండి




- వృద్ధికి ఎన్ని నిధులైనా ఖర్చు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది
- నిబద్ధతతో ప్రాధాన్యతను గుర్తించి, ఆదాయం ఖర్చుపై దృష్టి సారించి బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

హైదరాబాద్: ప్రభుత్వం విద్య, ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ఈ రంగాల వృద్ధికి ఎన్ని నిధులైనా ఖర్చు చేసేందుకు

### బాల్క సుమన్ ను 200 కి.మీ. దూరంలో
## ఉన్న జైలుకు తరలించడం అన్యాయం



ఆదిలాబాద్ జైల్లో ఉన్న బాల్క సుమన్‌ను కలిసిన హరీశ్

బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులు పెట్టడం అన్యాయమని వ్యాఖ్య


భవిష్యత్తులో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్న హరీశ్

హైదరాబాద్: ఆదిలాబాద్ జైల్లో ఉన్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తో మాజీ మంత్రి హరీశ్ రావు ములాఖత్ అయ్యారు. మిగతా..2లో

# నేడు ఢిల్లీకి
# సీఎం చంద్రబాబు..

### ఏపీని టెక్నాలజీ హబ్‌గా మార్చే లక్ష్యంతో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన

- ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026లో పాల్గొననున్న ముఖ్యమంత్రి
- ఐబీఎం, ఐఐటీ మద్రాస్, ఎన్విడియా వంటి దిగ్గజ సంస్థలతో కీలక ఒప్పందాలు
- 10 లక్షల మంది యువతకు ఏఐ, క్వాంటం టెక్నాలజీలో నైపుణ్య శిక్షణ
- కేంద్ర మంత్రులు, పారిశ్రామికవేత్తలతో సమావేశం కానున్న చంద్రబాబు



ఆంధ్రప్రదేశ్‌ను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో అగ్రగామిగా నిలబెట్టడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో కీలక పర్యటన చేపట్టనున్నారు. మిగతా..2లో

# నో పాలిటిక్స్ ఓన్లీ డెవలప్మెంట్

## మధిరను ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా! నేటి శుభోదయ తో చైర్ పర్సన్ సుజాత



(మధిర ఫిబ్రవరి 19) డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మధిర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నో పాలిటిక్స్ ఓన్లీ డెవలప్మెంట్ అనే నినాదంతో మధిర మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత అన్నారు. చైర్ పర్సన్ గా ఎన్నికైన సందర్భంగా బుధవారం ఆమె వివిధ అంశాలపై నేటి శుభోదయం తో ప్రత్యేకంగా మాట్లాడారు.

**నేటి శుభోదయ: మీ పాలన ఎలా ఉండబోతుంది ?**

చైర్ పర్సన్: మధిర మున్సిపల్ ఎన్నికలు సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మధిర ప్రజలకు చెప్పిన విధంగానే నో పాలిటిక్స్, ఓన్లీ డెవలప్మెంట్ అనే నినాదం ప్రకారం రాజకీయాలకు అతీతంగా పాలకవర్గం సమిష్టి నిర్ణయాలతో మధిర మున్సిపాలిటీని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సహకారంతో అభివృద్ధి చేస్తాం!

**నేటి శుభోదయ: మున్సిపాలిటీలో ప్రధాన సమస్యలు ఏంటి? అవి పరిష్కారానికి మీరు తీసుకునే చర్యలు ఏంటి?**

చైర్ పర్సన్: మధిర మున్సిపాలిటీలో ప్రధానంగా డ్రైనేజీ సమస్య ఉంది. దీనిని పరిష్కరించేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క 128 కోట్ల రూపాయలతో అండర్ డ్రైనేజీ నిర్మాణానికి మంజూరు చేశారు. ఆ పనులను వేగవంతం చేసి త్వరలోనే అండర్ డ్రైనేజ్ సమస్యను పరిష్కారం చేస్తాం. అదేవిధంగా ప్రతి వీధిలో సిమెంట్ రోడ్డు నిర్మాణం పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు చర్యలు, వీధిలైట్లు ఏర్పాటు, త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటా

**నేటి శుభోదయ: పట్టణ అభివృద్ధి కోసం మీరు తీసుకునే నిర్ణయాలు ఏంటి?**

చైర్ పర్సన్: పేదరిక నిర్మూలనే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రధాన లక్ష్యం. ఆయన ఆలోచన విధానం ప్రకారం మున్సిపాలిటీలో నివసిస్తున్న పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే విధంగా పాలకవర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. అదేవిధంగా స్లమ్ ఏరియా గా ఉన్న హనుమాన్ కాలనీ అభివృద్ధి కోసం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. వీటిని అమలు చేయటమే మున్సిపాలిటీ పాలకవర్గం ప్రధాన లక్ష్యం.

**నేటి శుభోదయ: మున్సిపాలిటీలో మీరు చేపట్టబోయే లక్ష్యాలు ఏంటి?**

చైర్ పర్సన్: మున్సిపాలిటీలో కొత్తగా ఏర్పడిన ప్రతి కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తాం. పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు నిరంతరం పర్యవేక్షణ చేస్తాం. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాలకవర్గం సమిష్టిగా పనిచేసి మధిర ఉత్తమ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తాం!.

**నేటి శుభోదయ: ప్రజలకు మీరు ఇచ్చే సందేశం ఏంటి**


చైర్ పర్సన్: మధిర మున్సిపాలిటీ ప్రజలకు ఎటువంటి సమస్య ఉన్నా నేరుగా తన వద్దకు రావచ్చు. నిరంతరం నేను అందుబాటులో ఉంటా!. అవినీతి రహిత పాలన అందిస్తా!. మధిర అభివృద్ధికి మేధావులు ఇచ్చే సూచనలను సలహాలను పాటించి అమలు చేస్తాం! డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో జరిగే మధిర అభివృద్ధిలో మనం అందరం భాగస్వాములం కావాలన్నారు.

## న్యావనంది చౌరస్తా వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీ - ఒకరు మృతి



నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (నేటిశుభోదయ) ఫిబ్రవరి 19.: సిరికొండ మండలం న్యావనంది చౌరస్తా వద్ద బుధవారం సాయంత్రం రెండు ద్విచక్ర వాహనాలు పరస్పరం ఢీకొన్నయి. మైలారం గ్రామానికి చెందిన అన్వేష్, జగదాంబ తండకి చెందిన మోతీలాల్ ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాలు ఒకదానికొకటి ఢీకొట్టుకొని ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించారు. వీరిలో అన్వేష్ అనే వ్యక్తి అతని చెల్లెలును భీంగల్ మండలం ముచ్కూర్ గ్రామంలో దింపివస్తాను అని వెళ్ళి ఎదురుగా వస్తున్న బైకు ఢీకొని రోడ్డుపై పడిఉండడంతో స్థానికులు చూసి దగ్గరలోని ఆసుపత్రికి తరలించిగా ఆసుపత్రిలో మృతి చెందడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు, అమ్మ, నాన్న ఉన్నారు. కుటుంబం శోకసంద్రంలో మునిపోయారు.

## వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి 19.: ధర్పల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం 12 గ్రామాలకు చెందిన 98 మంది వార్డు సభ్యులకు టివోటీ ద్వార శిక్షణ కార్యక్రమం ప్రారంభించరు. వారికి ఐదు రోజుల పాటు గ్రామ పరిపాలన వ్యవహారాలు బాధ్యతలపై శిక్షణ ఇవ్వనున్నట్లు ఎంపీడీవో లక్ష్మారెడ్డి తెలిపారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు వార్డు సభ్యులకూ అందజేస్తామన్నారు. ఎంపిఓ రాజేష్ ట్రైనీలు, ఉపసర్పంచ్ లు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ విగ్రహం జయంతి వేడుకలకు ఏర్పాట్లు



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి 19.: ధర్పల్లి మండల కేంద్రంలో గల కొత్త బస్ స్టేషన్ సమీపంలోని చత్రపతి శివాజీ విగ్రహాన్ని బుధవారం బిజెపి నాయకులు, యువకులు ముస్తాబు చేశారు. గురువారం శివాజీ జయంతి సందర్భంగా విగ్రహం వద్ద అందంగా కషాయం జెండాలతో అలంకరించారు. ప్రతి ఏటా శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని బిజెపి ధర్పల్లి మండలధ్యక్షుడు మహిపాల్ యాదవ్ తెలుపడం జరిగింది.

## భీంగల్ పట్టణంలో యువకుడు అదృశ్యం



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ మున్సిపాలిటి (నేటిశుభోదయ)ఫిబ్రవరి 19.: భీంగల్ పట్టణం మెండోర గ్రామానికి చెందిన షేక్ మునీర్ (25) అదృశ్యమైనట్లు పోలీసులు తెలిపారు. ఈ నెల 16 తేదీన పని నిమిత్తం నిజామాబాద్ వెళుతున్నను. అని చెప్పి వెళ్ళిన మునీర్ తిరిగి ఇంటికీ రాలేదు. ఆయన కోసం గాలించిన ఫలితం లేకపోయింది. తల్లి రజియా పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఆచూకీ తెలిసిన్ వారు స్టేషన్ లో సంప్రదించాలని ఎస్ఐ తిరుపతి కోరార.

## రాష్ట్ర పోటీలకు ఎంపికైన విద్యార్థి..



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ మున్సిపాలిటీ (నేటిశుభోదయ)ఫిబ్రవరి 19.: భీంగల్ మండలం ముచ్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి సుబ్రమణ్యం రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి సుజాత తెలిపారు. ఈ నెల 19వ తేదీ నుండి 21వ తేదీ వరకు మెదక్ జిల్లాలో జరగనున్న రాష్ట్ర 2వ ఎడిషన్ సీఎం కప్ స్టాఫ్ బాల్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. పాఠశాల ప్రధానపాధ్యాయులు రమేష్, సర్పంచ్ శ్రీనివాస్, వీడిసి సభ్యులు ఉపాధ్యాయ బృందం క్రీడాకారుడుని అభినందించారు.

## సర్వసమాజ్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గెలిచిన చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ , కౌన్సిలర్లకు సన్మానం



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ మున్సిపాలిటీ (నేటిశుభోదయ)ఫిబ్రవరి19.: భీంగల్ పట్టణ కేంద్రంలో సర్వసమాజ్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పురపాలక ఎలక్షన్లల్లో గెలిచిన మున్సిపల్ చైర్ పర్సన్ బొదిరే నాగమణిస్వామి, వైస్ చైర్ పర్సన్ సంటి లత నర్సయ్య, కౌన్సిలర్లకు, సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పతని కృష్ణ, ఉపాధ్యక్షుడు, రఘు కోశధికారి భుమేష్, రైటర్ రాజేశ్వర్, సలహా కమిటీ, సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## పురస్తు సంఘం ఆధ్వర్యంలో చైర్ పర్సన్, కౌన్సిలర్లకు సన్మానం...



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ మున్సిపాలిటి (నేటిశుభోదయ)ఫిబ్రవరి19.: భీంగల్ పట్టణంకేంద్రంలో బుధవారం పురస్తు సంఘం ఆధ్వర్యంలో చైర్ పర్సన్, కౌన్సిలర్లకు సన్మానం చేయడం జరిగింది. చైర్ పర్సన్ బోదిరే గంగమణిస్వామి, 5వ వార్డు కౌన్సిలర్ బొదిరె లావణ్య నర్సయ్య, 9వ వార్డు కౌన్సిలర్ నీలం రవి, 12వ వార్డు కౌన్సిలర్ మల్లెల అనుపమప్రసాద్, సంఘం ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. చైర్ పర్సన్ కౌన్సిలర్లు మాట్లాడుతు సంఘం సభ్యుల సహకరంతో గెలిచినందుకు సంఘం సభ్యులకు ఎప్పటికీ రుణపడి ఉంటమని తెలియజేశారు. సంఘంకు ఏప్పటికైన రుణపడి ఉంటమని, సంఘం కోసం తమ వంతు సహకారలు ఎల్లవేళ ఉంటయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్ద కాపులు తోట గంగాధర్, పురస్తు లింబాద్రి, పురస్తు సురేష్, సంఘం సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

## కోర్టుకు నకిలీ పత్రాలు సమర్పించారంటూ డిప్యూటీ కమిషనర్ జి.రాజు పై ఫిర్యాదు....

### బిపిఎస్ వివరాల్లో తారుమార్లు.....


### అక్రమ ముద్రణలపై విచారణకు డిమాండ్.....



నేరేడ్ మెట్ , ఫిబ్రవరి 19:**(నేటి శుభోదయ):** మల్కాజ్గిరి జోన్ పరిధిలోని యాప్రాల్ ప్రాంతంలో భవన నియమావళి (బీపీస్ ) సంబంధిత వ్యవహారంలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ జి. రాజు నిర్వాకంపై ఉన్నతాధికారులకు బాధితుడు ఘాటుగా ఫిర్యాదు చేశాడు. కోర్టుకు నకిలీ పత్రాలు సమర్పించి తప్పుదారి పట్టించారంటూ చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. యాప్రాల్‌లోని రాఘవ కళ్యాణ ఎస్టేట్స్ నివాసి రాజు (47) తెలిపిన వివరాల ప్రకారం, హౌస్ నంబర్ 5-9-48/3 భవనానికి సంబంధించిన వివాదంలో తాను హైకోర్టులో డబ్ల్యూ.పి. నం. 33667/2023 దాఖలు చేశానని పేర్కొన్నారు. ఈ కేసులో ప్రతివాదుల తరఫున 14-02-2024న దాఖలు చేసిన కౌంటర్ అఫిడవిట్‌లో భవన స్థితిగతులపై తప్పుడు సమాచారం ఇచ్చి, ఇతర భవనం (హెచ్.నెం. 3-110/3)కు సంబంధించిన బిపిఎస్ ప్రొసీడింగ్స్ (నెం బీపీస్/3727/CIR.NO.16/NZ/GHMC/2008)ను ఉద్దేశపూర్వకంగా చూపించారని ఆరోపించారు. అలాగే, 2వ మరియు 3వ అంతస్తుల యజమానులతో కలిసి అధికారులు కుమ్మక్కై వాస్తవాలకు విరుద్ధంగా రికార్డులు రూపొందించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. 18 ఏళ్ల తర్వాత మొదటిసారి మరమ్మతులు, పెయింటింగ్ చేసిన భవనాన్ని వేరే విధంగా చూపిస్తూ కోర్టును తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరిగిందని ఆరోపించారు. ప్లానింగ్ కాపీలో కూడా అక్రమ ముద్రణలు ఉన్నాయని, బిపిఎస్ వివరాలను తారుమారు చేసి ఉపయోగించినట్లు తన వద్ద ఆధారాలు ఉన్నాయని తెలిపారు. ఇదే విషయంపై గతంలో పలుమార్లు జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులపై ఆర్టీఐ ద్వారా కూడా సమాచారం కోరినట్లు తెలిపారు. అయినప్పటికీ అధికారులు నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ కమిషనర్ జి. రాజు పాత్రపై సమగ్ర విచారణ జరిపి, నకిలీ పత్రాలు కోర్టుకు సమర్పించిన అంశంపై కఠిన చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్‌కు వినతిపత్రంతో పాటు కౌంటర్ కాపీ, అక్రమంగా ముద్రించిన ప్లానింగ్ కాపీ, బిపిఎస్ వివరాలు, ఆర్టీఐ అంగీకార పత్రాలను జతపరిచి సమర్పించినట్లు తెలిపారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్ద వివాదంగా మారే అవకాశం ఉందని బాధితుడు హెచ్చరించారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన భూమి పూజ

### తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి చేతుల మీదుగా శివాజీకి నివాళులు



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండలం పాపిరెడ్డిగూడ గ్రామంలో గురువారం ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి హాజరై శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, శివాజీ మహారాజ్ ధైర్యం, న్యాయం, ధర్మం, ఆత్మగౌరవానికి ప్రతీక అని కొనియాడారు. దార్శనిక నాయకుడిగా, అసాధారణ నిర్వాహకుడిగా, వ్యూహాత్మక ఆలోచనాపరుడిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. స్వరాజ్య సాధనలో చూపిన త్యాగం, ప్రజల పట్ల చూపిన న్యాయం యువతకు స్ఫూర్తి కావాలని కోరారు. శివాజీ మహారాజ్ పాలనలో సమానత్వం, సాంస్కృతిక గౌరవం, దేశభక్తి విలువలు ఉన్నాయని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శశిరేఖ యాదయ్య, ఉపసర్పంచ్ తాండ్ర జ్యోతి నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, తాండ్ర రమేష్ రెడ్డి, పర్వతాలు, నర్సింలు, యాదయ్య, కే నర్సింలు, వార్డ్ సభ్యులు సురేష్, నందు, రవి, శ్రీను, నరేందర్, ప్రవీణ్, చిన్న, ఛత్రపతి శివాజీ యూత్ కమిటీ సభ్యులు, గ్రామ యువకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.


## గోదుమగూడలోఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



నేటి శుభోదయ వికారాబాద్ 19 ఫిబ్రవరి : వికారాబాద్ మండలం గోదుమగూడ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను గ్రామ పంచాయతీ సర్పంచ్ స్వర్ణలత మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడంతో పాటు ఆయన వీరత్వం, పరాక్రమం, దేశభక్తి గురించి గ్రామ పెద్దలు ప్రసంగించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పెద్దలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొని శివాజీ మహారాజ్ ఆదర్శాలను గుర్తు చేసుకున్నారు. సమాజంలో ధైర్యం, న్యాయం, స్వాభిమానం వంటి విలువలను ఆయన జీవితం ద్వారా అందరూ ఆచరించాలని పలువురు పేర్కొన్నారు

## స్వరాజ్య స్ఫూర్తి ప్రతిధ్వనించిన శివాజీ జయంతి వేడుకలు

### ధైర్యం-ధర్మం-స్వాభిమానం... శివాజీ స్ఫూర్తితో గ్రామం మోగింది



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండలం పోమాలపల్లి గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలను గ్రామ యువకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశభక్తి నినాదాలతో గ్రామం మారుమోగింది. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు కంచుకోట మహేష్ మాట్లాడుతూ, బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడి స్వరాజ్య స్థాపనకు పునాది వేసిన మహావీరుడు శివాజీ మహారాజ్ అని పేర్కొన్నారు. చిన్న వయసులోనే ధైర్యం, వ్యూహం, నాయకత్వంతో చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. మహిళలకు గౌరవం ఇచ్చిన పరిపాలకుడిగా, మత సామరస్యాన్ని కాపాడిన నాయకుడిగా ఆయనను కొనియాడారు. గెరిల్లా యుద్ధ తంత్రంలో ఆయన చూపిన ప్రతిభ, నౌకాదళ నిర్మాణంలో చేసిన సేవలను కూడా గుర్తుచేశారు. ఈ వేడుకల్లో గ్రామ యువకులు, పెద్దలు, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## నేడు సిరికొండ మండలకేంద్రంలో విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు




నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం(నేటిశుభోదయ)ఫిబ్రవరి19. : సిరికొండ మండల కేంద్రంలో శుక్రవారం సబ్ స్టేషన్ ఆవరణంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను నిర్వహించనున్నట్లు డి.ఈ.హరిచంద్, ఎ.ఈ. చంద్రశేఖర్ తెలిపారు. విద్యుత్ బిల్లులు, కొత్త కనెక్షన్లు, ట్రాన్స్ ఫార్మర్ల సమస్యలు ఉన్న వారు ఫిర్యాదులను నేరుగా అందజేయవచ్చని పేర్కొన్నారు. డిచ్ పల్లి, ఇందల్ వాయి, ఎల్లారెడ్డిపల్లి, ధర్పల్లి, సిరికొండ, గడ్కోల్, సెక్షన్ల పరిధిలోని వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ప్రజల సమస్యలే తన బాధ్యత... సఫూరా ఆమేర్ ఆదర్శం



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామం నాలుగో వార్డులో ఉపసర్పంచ్ సఫూరా ఆమేర్ సొంత ఖర్చులతో ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేసి గ్రామ ప్రజల ప్రశంసలు అందుకున్నారు. వార్డులో సరైన విద్యుత్ వెలుతురు లేక రాత్రి సమయంలో మహిళలు, వృద్ధులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తించిన ఆమె వెంటనే చర్యలు తీసుకున్నారు. ప్రజల సమస్యలను తమ సమస్యలుగా భావిస్తూ పరిష్కరించుకోవడం ప్రజా ప్రతినిధిగా తన కర్తవ్యమని తెలిపారు. కొత్తగా ఏర్పాటు చేసిన ఎల్ఈడి లైట్లతో వార్డులో భద్రత, రహదారి సౌకర్యం మెరుగుపడిందని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. సఫూరా ఆమేర్ చేసిన సేవాభావాన్ని ప్రశంసిస్తూ వార్డు ప్రజలు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చంద్రయ్య, నాయకులు బద్రూద్దీన్, హుసేన్, సిరాజుద్దీన్, నసీరుద్దీన్, ఆజాహర్, షాబొద్దీన్, నరసింహాచారి, పంచాయతీ సిబ్బంది బత్తుల శేఖర్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని సఫూరా ఆమేర్ హామీ ఇచ్చారు.

# తేజస్ మొదటి పుట్టినరోజు సందర్భంగా శాంతి నిలయంలో అన్నదాన కార్యక్రమం

### పుట్టినరోజులు వంటి ప్రత్యేక సందర్భాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించడం సమాజానికి మంచి సందేశం

### బోనకల్ ఉపసర్పంచ్ బానోతు కొండ



బోనకల్ :: (నేటి శుభోదయ): బోనకల్ మండల కేంద్రంలోని పెద్దిబోయిన నవీన్,వెంకటరమణ దంపతుల కుమారుడు తేజస్ మొదటి పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలోని శాంతి నిలయంలో బాలికలకు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు రుచికరమైన భోజనం వడ్డించి, వారితో ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం తేజస్ అమ్మమ్మ తాతయ్యలు గంగుల నాగేశ్వరరావు నాగమణి స్థానికులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బోనకల్ ఉపసర్పంచ్ బానోతు కొండ పాల్గొని మాట్లాడుతూ... పుట్టినరోజులు వంటి ప్రత్యేక సందర్భాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించడం సమాజానికి మంచి సందేశమని తెలిపారు. శాంతి నిలయంలో బాలికలకు అన్నదానం చేయడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొని తేజస్సుకు ఆశీస్సులు అందజేశారు. చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి, వారికి బహుమతులు అందజేశారు. బోనకల్ సహకార సంఘం మాజీ అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావు, మాజీ వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ గూగులోతు నాగేశ్వరరావు, వీరపనేని అప్పారావు, తేలూరి రమేష్, మొర్ల శ్రీను, గంగుల పుల్లయ్య, జరుపల శివకృష్ణ, షేక్ బాజీ, గద్దే కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు సేవా భావంతో నిర్వహించిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.




# మహిళా గౌరవానికి ప్రతీకగా శివాజీ మహారాజ్

### గాంధీ విగ్రహం వద్ద శివాజీ చిత్రపటానికి పూలమాలలు



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలను ఛత్రపతి శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గాంధీ విగ్రహం వద్ద శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, బీజెవైఎం జిల్లా అధికార ప్రతినిధి మల్తొంకర్ శివాజీ మాట్లాడుతూ.. శివాజీ మహారాజ్ మహిళల గౌరవాన్ని కాపాడిన మహనీయుడని తెలిపారు. యుద్ధాల్లో శత్రువుల కుటుంబాల్లోని స్త్రీలను కూడా తల్లులుగా భావించి, పసుపు--కుంకుమలు ఇచ్చి గౌరవంగా పంపించేవారని గుర్తుచేశారు.సనాతన ధర్మ రక్షణ కోసం కోటలు నిర్మించి హిందవ సామ్రాజ్య స్థాపనకు కృషి చేసిన శివాజీ మహారాజ్ చరిత్ర యువతకు ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. శ్రీశైలం మల్లికార్జున స్వామి దేవాలయంలో అమ్మవారి అనుగ్రహంతో భవానీ ఖడ్గాన్ని పొందిన ఘట్టాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాట్రవత్ రాజు, బోజం శ్రీశైలం, వార్డు సభ్యులు అనిత, నాగేశ్వర్, నరేష్, పాండు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# భద్యాతండా గ్రామంలో ఉపాధి హామీ పనుల ప్రారంభం

### అభివృద్ధి దిశగా అడుగులు



ఖమ్మం అర్బన్, నేటి శుభోదయ ::: రఘునాధపాలెం మండలం భద్యాతండా గ్రామంలో సర్పంచ్ నునావత్ పెంట్యా నాయక్ గురువారం ఉపాధి హామీ పనులను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని, క్రమం తప్పకుండా హాజరు కావాలని సూచించారు. హాజరు లేకపోతే వేతనాలు జమ కావని స్పష్టం చేశారు. అలాగే మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆశీస్సులతో గ్రామంలో సుమారు 36 లక్షల రూపాయల వ్యయంతో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. గ్రామంలో జరుగుతున్న పనులను వివరించారు. సీసీ రోడ్ల నిర్మాణం, గ్రామపంచాయతీ పాఠశాలలో మట్టి పోయించడం, డ్రైనేజీల శుభ్రపరిచే పనులను పూర్తి చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. వీధి లైట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నునావత్ రవి, గ్రామ కార్యదర్శి సునీత, మాజీ ఉప సర్పంచ్ నునావత్ గౌస్, యూత్ మండల నాయకులు నునావత్ కుమార్, వార్డు సభ్యులు గుగులోత్ అరుణ, బానోత్ బాజీ, మాలోత్ చందర్, ఎస్ కే మహమ్మద్, మాజీ వార్డు మెంబర్ భూక్యా బాజు, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీను, నాగేశ్వరరావు, మాలోతు రవి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో లో అభివృద్ధి కి దిశ నిర్దేశం కు అడుగులు



న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: (మాధవరావు యెగినాటి , "నేటి శుభోదయ" న్యూఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి ) ::: తెలంగాణ అభివృద్ధి పథాన్ని మరింత వేగవంతం చేయాలనే దృఢ సంకల్పంతో, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కేబినెట్ సహచరులు, రాష్ట్ర సీనియర్ నాయకులతో కలిసి న్యూఢిల్లీలో పార్టీ జాతీయ నాయకత్వాన్ని కలిశారు. ముఖ్యమంత్రి నేతృత్వంలోని ప్రతినిధి బృందం ఏఐసీసీ అధ్యక్షులు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ని మర్యాద పూర్వకంగా కలిసి రాష్ట్ర అభివృద్ధిపై చర్చించింది. ప్రధానంగా 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్, దాని వ్యూహాత్మక రోడ్‌మ్యాప్‌పై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వ ప్రాధాన్యతలు, కీలక వాగ్దానాల అమలు, విధానపరమైన నిర్ణయాలు, అభివృద్ధి పురోగతి, ప్రజలకు చేరువయ్యే కార్యక్రమాలు, నిర్మాణాత్మక సంస్కరణలపై అధిష్ఠానానికి సమగ్రంగా వివరించారు. సామాజిక న్యాయం, సమ్మిళిత అభివృద్ధి పట్ల ప్రభుత్వానికి ఉన్న అంకితభావాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. డిసెంబర్ 2023లో 'ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం' కొలువుదీరినప్పటి నుంచి మహిళలు, రైతులు, యువత సాధికారత కోసం చేపట్టిన విప్లవాత్మక చర్యలను నాయకత్వానికి వివరించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు, జిల్లాలు, పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వానికి లభిస్తున్న విశేష ప్రజా మద్దతు, తదితర అంశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. జాతీయ నాయకత్వం ఇచ్చిన మార్గదర్శకత్వం తెలంగాణ సమగ్ర, సమాన అవకాశాల అభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వ సంకల్పాన్ని మరింత బలపరుస్తుందని పేర్కొన్నారు.





# యూత్ స్కిల్లింగ్ అండ్ ఎంప్లాయిబిలిటీపై ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాల

## -టీఎన్ఎస్ ఇండియా ఫౌండేషన్ అవగాహన ఒప్పందం



ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: మహిళా విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాల్లో శిక్షణ అందించడమే లక్ష్యంగా టిఎన్ఎస్ ఇండియా ఫౌండేషన్ ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా కళాశాలలో చదువుతున్న విద్యార్థినులకు యూత్ స్కిల్లింగ్. ఎంప్లాయిబిలిటీ కార్యక్రమాల ద్వారా శిక్షణ అందించనున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ యువతకు ముఖ్యంగా మహిళా విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు ఉద్యోగావకాశాలకు అవసరమైన నైపుణ్యాలు అందించడం మా కళాశాల యొక్క ప్రధాన లక్ష్యం. ఈ దిశగా టిఎన్ఎస్ ఇండియా ఫౌండేషన్ తో కళాశాల అవగాహన ఒప్పందం కుదరడం ఎంతో ఆనందదాయకమని, ఈ ఒప్పందం ద్వారా విద్యార్థినులు పరిశ్రమలకు అనుగుణమైన సాంకేతిక నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, జీవన నైపుణ్యాలు, కెరీర్ మార్గదర్శనం పొందడం ద్వారా భవిష్యత్తు సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించుకుంటారని , ఇది కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా యువత సాధికారతకు దోహదపడటం గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు కేవలం అకడమిక్ పరిజ్ఞానం మాత్రమే కాకుండా పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు ఎంతో అవసరమని, మహిళా విద్యార్థినుల సమగ్ర అభివృద్ధే మా కళాశాల యొక్క ముఖ్య లక్ష్యమని, ఈ భాగస్వామ్యం ద్వారా విద్యార్థినులలో ఆత్మవిశ్వాసం పెరిగి, వారు ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా ముందుకు సాగుతారని, ఈ అవగాహన ఒప్పందం ద్వారా అనేక మంది విద్యార్థినులు లబ్ధి పొందుతారని, ఈ శిక్షణలో లబ్ధి పొందిన విద్యార్థులు ప్రముఖ బహుళజాతి కంపెనీలైన క్యాప్‌జెమినీ మరియు యాక్సెంచర్ లలో ప్లేస్మెంట్ కల్పించడం జరుగుతుందని తెలిపారు. టీఎన్ఎస్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులు లావణ్య సీనియర్ ప్రోగ్రాం స్పెషలిస్ట్, దివ్య ప్రోగ్రాం స్పెషలిస్ట్ మాట్లాడుతూ తమ సంస్థ దేశవ్యాప్తంగా యువతకు, ముఖ్యంగా వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు, కమ్యూనికేషన్ సామర్థ్యం, జీవన నైపుణ్యాలు, కెరీర్ అవగాహన వంటి అంశాలపై శిక్షణ అందించి యువతను ఉద్యోగ ప్రపంచానికి సిద్ధం చేయడం మా సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని, యువతలో ఉన్న ప్రతిభను వెలికితీసి వారికి స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని, విద్యాసంస్థలతో భాగస్వామ్యం ద్వారా యువతలోని ప్రతిభను వెలికితీసి, వారికి స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా తమ సంస్థ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, వారు ఉద్యోగ రంగంలో విజయవంతంగా స్థిరపడేందుకు సహాయపడతాయని, విద్య, నైపుణ్యం, విలువలు, ఈ మూడు సమన్వయంతోనే సమాజానికి ఉత్తమ పౌరులను అందించగలమనే నమ్మకం మాకు ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కమ్యూనికేషన్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్, పరిశ్రమలకు అనుగుణమైన సాంకేతిక నైపుణ్యాలు, కెరీర్ మార్గదర్శనం వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. అంతేకాకుండా ఉద్యోగ అవకాశాల కోసం అవసరమైన మెంటారింగ్, ప్లేస్మెంట్ సహకారాన్ని కూడా అందించనున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# జిల్లా కేంద్ర గ్రంథాలయానికి ఎం పి రేణుక చౌదరి రూ.10 లక్షల విరాళం



ఖమ్మం, కొత్తగూడెం, నేటి శుభోదయ ::: కొత్తగూడెం జిల్లా కేంద్ర గ్రంథాలయ ప్రహరీ గోడ నిర్మాణం నిమిత్తం రాజ్యసభ సభ్యురాలు, మాజీ కేంద్ర మంత్రి గారపాటి రేణుకా చౌదరి రూ.10 లక్షలను విరాళాన్ని అందజేశారు. గ్రంథాలయ అభివృద్ధి కోసం సహాయం కోరగా, ఆమె వెంటనే స్పందించి ఈ మొత్తాన్ని అందజేయడం పట్ల గ్రంథాలయ వర్గాలు కృతజ్ఞతలు తెలియజేశాయి. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ విద్యాభివృద్ధి పట్ల ఉన్న ఆసక్తి, నిరుద్యోగ యువత, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తన వంతు బాధ్యతగా ఈ సహకారం అందించారని తెలిపారు. ప్రహరీ గోడ నిర్మాణంతో గ్రంథాలయానికి భద్రత పెరిగి, పాఠకులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. అనంతరం కార్యదర్శి కే. కరుణ కుమారి హర్షం వ్యక్తం చేస్తూ రేణుకా చౌదరి ఉదారతకు కొత్తగూడెం ప్రజలు, పాఠకులు రుణపడి ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఆఫీస్ ఇంచార్జ్ ఎం. నవీన్ కుమార్, గ్రంథపాలకురాలు జీ. మణి మృదుల, విద్యార్థినీ విద్యార్థులు కూడా ఈ సహాయంపై ఆనందం వ్యక్తం చేశారు.

# రైల్వే స్టేషన్ రోడ్ విస్తరణ పనులు వెంటనే పూర్తి చేయాలి

### సిపిఎం నేత వై విక్రమ్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం రైల్వే స్టేషన్ రహదారి వెడల్పు విస్తరణ పనులు ఇరువైపులా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం రైల్వే స్టేషన్ రోడ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ దాదాపు సంవత్సరం నుంచి రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి అని, ఇంతవరకు రెండు వైపులా రోడ్ విస్తరణ పనులు పూర్తి చేయకపోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు.నగరం అంతా విస్తరణ పెరగటం ఫలితంగా రైల్వే స్టేషన్ కు వచ్చే ప్రయాణికులు సంఖ్య రోజూ వేలాది మంది ఈ రోడ్ పై ప్రయాణం చేస్తున్నారు అని, ప్రధానంగా ట్రాఫిక్ సమస్య కూడా తలెత్తే పరిస్థితి ఏర్పడింది అని తెలిపారు. రోడ్ విస్తరణ చేయాలని గత కొన్ని సంవత్సరాలుగా తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేశామని, నూతన ప్రభుత్వం వచ్చిన తర్వాత రైల్వే స్టేషన్ రోడ్ కు మార్కింగ్ పెట్టి సంవత్సరం అవుతున్నా ఒకవైపు మాత్రమే షాపింగ్ కాంప్లెక్స్ కూల్చారు అని, రెండు వైపు రోడ్ విస్తరణ పనులు శ్రీనివాస్ థియేటర్ దగ్గరకు వచ్చిన తర్వాత పనులు నిలిచిపోయాయి అని ఆరోపించారు. ఎటువంటి రాజకీయ ఒత్తిళ్ల కు లొంగకుండా రెండు వైపులా రోడ్ విస్తరణ చేయాలని డిమాండ్ చేశారు. సగం పనులు మాత్రమే చేయడం ఫలితంగా రైల్వే స్టేషన్ రోడ్ ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడుతుంది అని ఆరోపించారు. తక్షణం కార్పొరేషన్ కమిషనర్, మేయర్, మంత్రి జోక్యం చేసుకుని రోడ్ విస్తరణ పనులు వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం ఏ జబ్బర్, దొంగల తిరుపతిరావు, భుక్యా శ్రీనువాసురావు, ఎస్ కే నాగులు మీరా, కార్పొరేటర్ యర్రా గోపి, బోడపట్ల సుదర్శన్, ఎం ఏ ఖయ్యాం, వజేనేపల్లి శ్రీనువాసురావు, ఎస్ కే మెహిరిన్నీసా బేగం , పి. నాగ సులోచన, కూరపాటి శ్రీనువాసురావు, ఎస్ కే ఇమామ్, సిహెచ్ భద్రం, పోతురాజు బాలరాజు , భాగం అజిత, నాగశెట్టి గిరి, ఎస్ కే బాబు , నాగరాజు , భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




# ఎస్సై రామారావుని పరామర్శించిన

### వైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్

### రిటైర్డ్ ఏఆర్ ఎస్సై మైసయ్య పార్థివదేహానికి నివాళి



ఖమ్మం, కారేపల్లి, నేటి శుభోదయ ::: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఖమ్మంలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న వైరా ఎస్సై పి రామారావు ని గురువారం వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం రిటైర్డ్ ఏఆర్ ఎస్సై మైసయ్య అనారోగ్యంతో మరణించడంతో వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రిటైర్డ్ ఎస్సై ల సంఘం తరపున వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ఈకార్యక్రమంలో నాయకులు భూక్య రాంకిషోర్ నాయక్, రిటైర్డ్ ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు

### కేక్ కట్ చేసిన మద్దినేని స్వర్ణకుమారి, తుంబూరు దయాకర్ రెడ్డి, తుమ్మల యుగేందర్ తదితరులు

### వందమంది ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాల పంపిణీ



ఖమ్మం, నేటి శుభోదయ ::: పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి జన్మదినోత్సవ వేడుకలను గురువారం ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ ఏర్పాటు చేసిన భారీ కేక్ ను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుమ్మల యుగేందర్, ఎదులాపురం మున్సిపల్ చైర్పర్సన్ పీ. అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ తదితరులు కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాటల్లో నిబద్ధత, చేతల్లో పారదర్శకత కలిగిన గొప్ప నాయకుడు రఘురాం రెడ్డి ని అన్నారు. ఎంపీ పదవిని ఒక బాధ్యతగా భావించి తన సమర్ధ నాయకత్వంతో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో చెరగని ముద్ర వేసుకుంటున్నారని తెలిపారు. ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వివిధ అడ్డాలకు చెందిన 100 మంది ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ యార్లగడ్డ హనుమంతరావు, మాజీ మార్కెట్ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, మాజీ డిసిసి అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్, కాంగ్రెస్ నగర అధ్యక్షులు దీపక్ చౌదరి, ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్ కుమార్, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఇమామ్ భాయ్, రంజిత్ నాయక్, స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, ఓబిసి సెల్ వైస్ చైర్ పర్సన్ హారికా నాయుడు, నాయకులు లింగాల రవికుమార్, వడ్డేబోయిన నరసింహారావు, చల్లా రామకృష్ణారెడ్డి, శ్రీకళా రెడ్డి, మొగిలిచర్ల సైదులు, చింతమల్ల గురుమూర్తి, కరాటే వేణు, విప్లవ్ కుమార్, పలువురు కార్పొరేటర్లు, సర్పంచ్ లు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# అసెంబ్లీలో చేనేత వస్త్ర ప్రదర్శన

### స్వయంగా వస్త్రాలు కొనుగోలు చేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



అమరావతి, నేటి శుభోదయ ::: అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆవరణలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాల ప్రదర్శన, విక్రయ కేంద్రాన్ని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గురువారం ప్రారంభించారు. ఆప్కో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ స్టాళ్లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించి, చేనేత కార్మికులతో ముచ్చటించారు. వారి నైపుణ్యాన్ని అభినందిస్తూ స్వయంగా పట్టుచీరలు, పట్టు పంచె, షర్ట్‌ను కొనుగోలు చేసి కార్మికుల్లో ఉత్సాహాన్ని నింపారు. దేశవ్యాప్తంగా ఉన్న చేనేత సంఘాలలో మన రాష్ట్రం నుంచే అత్యధికంగా 32 నుండి 33 సంఘాలు ఉండటం గర్వకారణమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ?ఈ ప్రదర్శనలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల వస్త్రాలన్నీ ఒకే వేదికపై అందుబాటులో ఉన్నాయని, ప్రజలందరికీ మన చేనేత వైభవం తెలియజేసేందుకే ఈ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసినట్లు స్పీకర్ తెలిపారు. నేతన్నలను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తోందని, మంత్రులు, ఎమ్మెల్యేలు మరియు ఎమ్మెల్సీలు అందరూ ఈ స్టాళ్లను సందర్శించి వస్త్రాలను కొనుగోలు చేయాలని ఆయన కోరారు. బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు అందుబాటులో ఉండే ఈ స్టాళ్లలో నాణ్యమైన వస్త్రాలపై 40 శాతం వరకు రాయితీ ఇస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించి, కార్మికులను ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి సవిత, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, కామినేని శ్రీనివాస్, బుచ్చయ్య చౌదరి, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.



# కులమా నువ్వు ఎక్కడ?



**అన్నీ మా చేతిలోనే.**
**స్వాతంత్రంవచ్చి ఇన్ని సంవత్సరాలైనా కులాల మధ్య తేడాలు పోలేదు.**

ఏన్కూర్, (నేటి శుభోదయ):: పండగ వేడుకల్లో దేవాలయాలకు ప్రతి ఒక్కరు వెళ్ళటం సహజమే అయినప్పటికీ దేవాలయాల్లో పూజారులు కులానికి రీతిలో పూజలు చేయడం వి స్మయానికి గురిచేస్తుంది. కులాని కో రీతిలో పూజలు చేయడం ఇంకా ఏ కాలంలో ఉన్నామో అని అనుమానం కలగక మానదు. ఇటీవల "నేటి శుభోదయ " దినపత్రిక దేవాలయాలపై ఓ సర్వే నిర్వహించింది. అగ్రవర్ణ కులాలకు పెద్దపీట వేస్తూ ఈనాటి కి దేవాలయంలో ప్రధాన పూజారు ల దగ్గర నుంచి చిన్న దేవాలయం పూజా వరకు ఇదే తంతు. పెద్ద కులాలకు చెందిన వారికి ఒక రకమైన పూజా కార్యక్రమాలు. చిన్న కులాల వారికి తూతూ మంత్రంగా పూజలు నిర్వహిస్తుంటారు. దేవాలయాలు అన్ని మా చేతిలో ఉన్నాయి ఇవన్నీ మీకు అవసరం లేదు అంటూ కొందరు "నేటి శుభోదయ" పత్రిక రిపోర్టర్ తో అనటం విశేషం. సర్వే లో అనేక విషయాలు విస్మయానికి కలిగించాయి. ఈనాటికి "గారు" అనాల్సిందే! పేరు పెట్టి పిలిస్తే అభ్యంతరాలు చెపుతూ ఉంటారు. కనీసానికి 'అన్న 'అని పిలిచిన పలకని పరిస్థితి. గారు అని పిలవాల్సిందే. స్వాతంత్రం యిన్ని సంవత్సరాలు అయినప్పటికీ కులాల మధ్య తేడాలు పోలేదని సర్వే లో వెల్లడయ్యాయి. రాజకీయం, విద్యాసంస్థలు, పత్రికలు,పరిశ్రమలు కొందరి చేతిలోనే ఉంటాయి. మీరు మా కింద పని చేసేవారు అనే భావన లో ఈనాటికి ఉన్నారు. గ్రామంలో పెద్ద పండగలు జరిగినప్పటికీ పెద్ద కులాలకు చెందిన వ్యక్తులు మాత్రమే పిలుస్తారు. చిన్న కులాలను అసలు పట్టించుకునే పరిస్థితి లేదని కొందరు సర్వేలో వాపోయారు. ఓట్లు వేయటం వరకే మా పని మిగిలిన పెత్తనం అంతా అగ్రవర్ణాల దే! ఎక్కడైనా సరే మాదే పెత్తనం అంటూ కుర్ర కారు కూడా బెదిరిస్తున్న వైనం. రాజకీయ నాయకులు కొందరు విలేకరులను సైతం కిందిస్థాయి కులాల వారి పట్ల తక్కువ చూపు చూస్తున్నారు అనే భావన కలుగుతుంది ని సర్వేలో తేలింది. నాయకులతో పాటు గ్రామీణ ప్రాంతాలలో కులాల మధ్య వివక్షత ఇంకా ఉంది. సామాజిక పరిణామాల లో మార్పు రావాల్సిన అవసరం ఉందని కొందరు అభిప్రాయ వ్యక్తం చేశారు.

# సృజనాత్మకతను పెంపొందించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 19 నేటి శుభోదయ : విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీస్తూ,వారిలో సృజనాత్మకతను పెంపొందించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.జిల్లా కేంద్రంలోని నవ్యభారతి గ్లోబల్ స్కూల్ లో యంగ్ ఇన్నోవేటర్స్ ఇన్ యాక్షన్ పేరుతో గురువారం "ఆవిష్కార్" కార్యక్రమాన్ని నిర్వహించారు.కలెక్టర్ ఇలా త్రిపాఠి ముఖ్య అతిథిగా విచ్చేసి,విద్యార్థిని విద్యార్థులు రూపొందించిన వైజ్ఞానిక ప్రదర్శనల నమూనాలను ఎంతో ఆసక్తితో తిలకించారు.లాభదాయకమైన కూరగాయల పంటల సాగు,సోలార్ వినియోగం,పర్యావరణ పరిరక్షణకు ఉపకరించే సాధనాలు,కాలుష్య నియంత్రణ,ట్రాఫిక్ నిబంధనలు,ఆరోగ్యకరమైన ఆహారం,సన్ డయల్,అంతరిక్ష పరిశోధన నమూనాలు తదితర అంశాలపై సరికొత్త ఆలోచనలతో సృజనాత్మకతను జోడిస్తూ ప్రదర్శనలు రూపొందించిన విద్యార్థిని,విద్యార్థులను అభినందించారు.ఒక్కో ఎగ్జిబిట్ ను సందర్శిస్తూ,వాటి వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..కేవలం తరగతి గది,పుస్తకాలకే పరిమితం కాకుండా అనేక అంశాలలో విద్యార్థులు సైన్స్ ఫేర్ లో పాల్గొని తమ ప్రతిభను చాటడం ఎంతో గొప్ప విషయమని,ఈ దిశగా విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు.భవిష్యత్తులో విద్యార్థులు మరిన్ని కొత్తకొత్త ప్రయోగాలు చేసేలా తోడ్పాటును అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సంతోష్,శ్రీదేవి,ప్రిన్సిపాల్ ఆంథోని,లత,సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 19 నేటి శుభోదయ : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రిలోని గైనిక్ వార్డ్,ఎన్ఐసీయూ విభాగాలను సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలు,అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు.వైద్యులు,సిబ్బంది హాజరును,పేషంట్ల కేస్ షీట్లను తనిఖీ చేశారు.ప్రతీ రోజు సగటున ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయి,మాతా శిశు మరణాలు ఏమైనా చోటుచేసుకున్నాయా,అవసరమైన ఔషధాలు అన్ని అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు.జీజీహెచ్ లో అన్ని చోట్ల సీ.సీ కెమెరాలు నిరంతరంగా పని చేసేలా చూడాలన్నారు.మాతాశిశు సంరక్షణ ఆసుపత్రిని సైతం కలెక్టర్ సందర్శించి, సంబంధిత విభాగాల వైద్య సేవలను పూర్తి స్థాయిలో అందించాలని,చిన్నారులు,గర్భిణీలు, బాలింతలకు మెరుగైన వైద్యం అందిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలని,సమయ పాలన పాటించాలని సూచించారు.అత్యవసరం అయితేనే సి.సెక్షన్ లు చేయాలని,సాధ్యమైనంత వరకు సాధారణ కాన్పులు జరిగేలా కృషి చేయాలని సూచించారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని,వైద్యులు,సిబ్బంది అందరూ అంకితభావంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని అన్నారు.ఆసుపత్రిలోని అన్ని విభాగాలను,పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.కలెక్టర్ వెంట వైద్యాధికారులు డాక్టర్ ఎల్.రాములు,జలగం తిరుపతి రావు తదితరులు ఉన్నారు.

## తొండకూర్ లో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 19 నేటి శుభోదయ : డొంకేశ్వర్ మండలం తొండకూర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను గ్రామ సర్పంచ్ అల్లారి గంగాధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడంతో పాటు ఆయన వీరత్వం,పరాక్రమం,దేశభక్తి గురించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డు మెంబర్లు,యువజన సంఘాలు,యువకులు,ప్రజలు పాల్గొని శివాజీ మహారాజ్ ఆదర్శాలను గుర్తు చేసుకున్నారు.సమాజంలో ధైర్యం,న్యాయం,స్వాభిమానం వంటి విలువలను ఆయన జీవితం ద్వారా అందరూ ఆచరించాలని పేర్కొన్నారు.

# మండలకేంద్రంలో చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలు



నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి 19.: సిరికొండ మండల కేంద్రంలో గురువారం సుభాష్ విగ్రహం వద్ద చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జన్మదినోత్సవ సందర్భంగా వారికి ఘనంగా నివాళులర్పించారు. బిజెపి నాయకులు మాట్లాడుతూ వారు 1630వ సంవత్సరంలో ఫిబ్రవరి 19వ తేదీన జన్మించి హిందు రాజ్య స్థాపనగా 17 సంవత్సరాలుగా ఆయనకి ఉన్నటువంటి చిన్న వయసులోనే యుద్ధాలు చేసి మొగలు సుల్తానుల పరిపాలనని అంతంవొందించి హిందు రాజ్యమే ధ్యేయంగా మరాఠా సామ్రాజ్యం స్థాపించిన వ్యక్తి చత్రపతి శివాజీ మహారాజ్ ఆయన చేసిన ఆశయ సాధనలో ఆయన చేసినటువంటి పోరాటల ద్వార హిందువులంత ముందుకు సాగలని కొనియడరు. సమైక్యత, భావంతో ఉండి హిందువులు అంత ఏకంగా ఉండలిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రాంతంలో గల యువత, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ రఘునందన్ రావు పై ఆరోపణలు చేస్తే నాలుక చీరేస్తాం

**- బీజేపీ నేత నందన్ గౌడ్**

**కోట మైసమ్మ సాక్షిగా సవాల్...**

**ప్రతాప్ రెడ్డికి బీజేపీ నేతల ఘాటు హెచ్చరిక చేశారు**






గజ్వేల్ 19 ఫిబ్రవరి 2026 నేటి శుభోదయం సిద్దిపేట జిల్లా : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక కోట మైసమ్మ దేవాలయం వద్ద గురువారం బీజేపీ రాష్ట్ర నాయకులు నందన్ గౌడ్ మీడియా సమావేశం నిర్వహించి వారు మాట్లాడుతూ, రఘు నందన్ రావు పై ప్రతాప్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. 2009 నుంచి రాజకీయాల్లో ఉన్న ప్రతాప్ రెడ్డి ప్రయాణం గజ్వేల్ ప్రజలకు తెలియదనుకోవడం పొరపాటని, రాజకీయ బ్రోకర్గా వ్యవహరిస్తూ వేల కోట్ల రూపాయలు సంపాదించుకున్న వ్యక్తి రఘునందన్ రావుపై విమర్శలు చేయడం సిగ్గుచేటనిమండిపడ్డారు. తూప్రాన్ మున్సిపాలిటీలో మూడు కోట్ల రూపాయలు తీసుకున్నట్టు ఆరోపణలు చేసిన ప్రతాప్ రెడ్డి, కోట మైసమ్మ దేవాలయం వద్దకు వచ్చి ఒట్టు చెప్పాలని బహిరంగ సవాల్ విసిరారు. మేము దేవాలయం ముందు చర్చకు సిద్ధం, నువ్వు సిద్ధమా అని ప్రశ్నించారు. ప్రజల్లో అనునిత్యం ఉండే నాయకుడు రఘునందన్ రావును ఓర్వలేకే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. రాబోయే రోజుల్లో బీజేపీ నాయకులు లేదా కార్యకర్తలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. చైర్మన్ పదవి కోసం నాయకులను అమ్ముకున్న వ్యవహారంపై ఆధారాలు తమ వద్ద ఉన్నాయని, అవసరమైతే బహిర్గతం చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ అసెంబ్లీ కో కన్వీనర్ బండారి మహేష్ , ఎల్కాంటి సురేష్, బీజేపీ ములుగు మండల అధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, బీజేపీ జిల్లా నాయకులు కోదండం శ్రీనివాస్ రెడ్డి, బీజేవైయం మండల అధ్యక్షులు జూపల్లి సాయికిరణ్, నవీన్ రాజేశ్వరీచరి, కరుణాకర్, ఆనంద్, సాయి, తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించిన అర్బన్ మాజీ ఎమ్మెల్యే





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 19 నేటి శుభోదయ: నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల గురువారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఇటీవల నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో పోటీ చేసిన అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గణేష్ బిగాల మాట్లాడుతూ.... మునిసిపల్ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు ప్రచార సరళితో ప్రజలను ఆకట్టుకున్న డబ్బు,మద్యం గెలిచాయని,కానీ అభివృద్ధి మాత్రం ఓడిపోయిందన్నారు. అయినప్పటికిని ఎల్లప్పుడూ ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానని అన్నారు.ఓడినా కూడా డివిజన్ ప్రజల్లో కష్ట సుఖాల్లో తోడుండాలని పిలుపునిచ్చారు.మళ్ళీ రెండున్నర సంవత్సరాలలో వచ్చేది ముమ్మాటికి మన బిఆర్ఎస్ ప్రభుత్వమే అని ఆయన అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో సిర్ప రాజు,సుజీత్ ఠాకూర్,దండు శేఖర్,పి.జగత్ రెడ్డి,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా యువ కిశోర బాలురకు లింగ సమానత్వంపై శిక్షణ కార్యక్రమం



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ మున్సిపాలిటీ (నేటిశుభోదయ) ఫిబ్రవరి 19.: భీంగల్ పట్టణ ప్రాంత ప్రజలకు, గ్రామీణ ప్రాంత ప్రజలకు జిల్లా కేంద్రం గల మహిళా సాధికరత కేంద్రం ఆధ్వర్యంలో, బేటి బచవో- బేటి పడవో కార్యక్రమంలో భాగంగా, మహిళ-శిశు- వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఏ.ఆర్. ఎడ్యుకేషన్ సొసైటీ ద్వార భీంగల్ ప్రాజెక్ట్ పరిధిలోని భీంగల్ మండల కేంద్రంలో గల మైనరిటీ రెసిడెన్షియల్ బాయ్స్ స్కూల్ లో యువకిశోరబాలురకు లింగ సమానత్వంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఏ.అర్. ఎడ్యుకేషన్ ట్రైనర్ అపర్ణ మేడం మాట్లాడుతూ, సమాజంలో జరుగుతున్న లింగ వివక్షత అంశలను ఉదహరణలతో వివరించి, యువ కిశోర బాలురలో లింగ సమానత్వంపై



అవగాహన పెంపొందించాల్సిన అవసరన్ని తెలియజేశరు. లింగ వివక్షతపై బాలురకు అవగాహన కల్పించరు. లింగ వివక్షతను వినడంలో వారి యొక్క పాత్ర తెలియజేసరు. మరియు డ్రగ్స్ అబ్యూస్, పోక్సో చట్టం గురించి వివరించడం జరిగింది. మరియు ఈ శిక్షణ కార్యక్రమంలో బాలురు--బాలికల మధ్య సమాన హక్కులు, గౌరవం, పరస్పర అవగాహన గురించి వివరించడంతో పాటు, మహిళలు మరియు బాలికలపై వివక్ష, హింసను నివారించడంలో బాలుర పాత్ర ఎంతో ముఖ్యమని తెలియజేశారు. అలాగే బాల్య వివాహాలు, బాలలపై దుర్వినియోగం వంటి సామాజిక సమస్యలపై చర్చించి, సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడంలో యువత బాధ్యతను గుర్తు చేశారు. ఈ శిక్షణ ద్వార యువ కిశోర బాలురలో సానుకూల దృక్పథం పెరిగి, లింగ సమానత్వాన్ని పాటించే సమాజ నిర్మాణానికి వారు తోడ్పడతరని నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శారద , విజయరాణి, స్కూల్ ప్రిన్సిపాల్, మరియు స్కూల్ సిబ్బంది విద్యార్థులు డిహెచ్ఈడబ్ల్యు సిబ్బంది స్వప్న, సౌమ్య, కవిత పాల్గొన్నారు.

# వెల్జాల్ లో శ్రీశ్రీశ్రీ ఛత్రపతి శివాజి మహారాజ్ జయంతి ఉత్సవాలు

**ధైర్యానికి,దేశభక్తికి, దైవభక్తికి, ధీరత్వానికి మారుపేరు.. నవతరానికి ఒక స్ఫూర్తి... ఛత్రపతి శివాజీ మహరాజ్**



నేటిశుభోదయ (ఫిబ్రవరి 19) తలకొండపల్లి: తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ బొడ్రాయి దగ్గర ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి బీజేపీ



నాయకులు తిరుమణి రాఘవేందర్ గౌడ్,అయిల్ శ్రీశైలం గౌడ్,విజయ్ యాదవ్, రాఘవేందర్ ఘనంగా నిర్వహించడం జరిగింది.నాయకులు మాట్లాడుతూ ధైర్యానికి,దేశభక్తికి,దైవభక్తికి, ధీరత్వానికి మారుపేరు.. నవతరానికి ఒక స్ఫూర్తి... ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి నేడు. ఆయన స్థాపించిన మరాఠా సామ్రాజ్యం తర్వాతి కాలంలో భారత దేశమంతటా విస్తరించింది.నేటికీ శివాజీ మహరాజ్ సుపరిపాలనకు గొప్ప చిహ్నంగా నిలుస్తారు.ధైర్యానికి, దేశభక్తికి, దైవభక్తికి, ధీరత్వానికి మారుపేరు..నవతరానికి ఒక స్ఫూర్తి.తన మతాన్ని కాపాడుకుంటూ, పరమత సహనంతో రాజ్యాన్ని పాలించిన లౌకిక పాలకుడు, ధీశాలి,రాజనీతిజ్ఞుడు,పటిష్ట మరాఠా సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహరాజ్. భారత చరిత్రలో అత్యంత ప్రసిద్ధమైన యోధుడు,రణనీతి నిపుణుడు,న్యాయవంతమైన పరిపాలకుడు.ఆయన జీవితం ధైర్యం, త్యాగం, స్వాతంత్ర్య ఆకాంక్షలకు ప్రతీక.1674లో శివాజీకి రాయగఢ్ కోటలో పట్టాభిషేకం జరిగింది.అప్పటి నుండి ఆయన 'ఛత్రపతి'గా పిలవబడ్డారు. 1680 ఏప్రిల్ 3న ఆయన పరమపదించారు. ఆయన స్థాపించిన మరాఠా సామ్రాజ్యం తర్వాతి కాలంలో భారత దేశమంతటా విస్తరించింది.నేటికీ శివాజీ మహరాజ్ ధైర్యానికి, దేశభక్తికి, సుపరిపాలనకు గొప్ప చిహ్నంగా నిలుస్తారని వెల్జాల్ గ్రామంలో శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి విజయవంతం చేసిన హిందూ బంధువులందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి అంబాజీ,వార్డు సభ్యులు శ్రీరామ్,జెగ్గయ్య పంతులు,శ్రీనివాస్ రెడ్డి,సుదర్శన్,తిరుమణి రవి, కుమ్మరి లింగం,పోల చెన్నయ్య,ఎండి షాఫీ,ఆరిఫ్,మల్లేష్, ఆంజనేయులు,రమేష్,రాజేష్, శ్రీకాంత్,సందీప్, శివ,మధు, యుగంధర్,బుచ్చయ్య,శ్రీశైలం,సంపత్ కుమార్, రాములు, పాండ్, కృష్ణ,అనిల్,గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం వైద్య ఆరోగ్యశాఖ లో దిద్దుబాటు చర్యలు

**' హై రిస్క్ ప్రెగ్నెన్సీ లను గుర్తేచడం, మాత, నవజాత శిశువుల మరణాలను తగ్గించడం లక్ష్యం' గా పనిచేస్తాం : జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి. రామారావు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం వైద్య ఆరోగ్యశాఖలో దిద్దుబాటు చర్యల్లో భాగంగా చిత్తశుద్ధి తో శాఖ అధికారులు, సిబ్బంది పని చేసే విధంగా చర్యలు తీసుకోకపోవడం జరుగుతుంది అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి రామారావు పేర్కొన్నారు. గురువారం జిల్లా ప్రజా పరిషత్ మీటింగ్ హాల్ లో జిల్లాలోని అన్ని ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవఖానాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న ఎ.ఎన్.ఏం. లకు 'ఇంటిగ్రేటెడ్ హై-రిస్క్ ప్రెగ్నెన్సీ ట్రాకింగ్ అండ్ మేనేజ్మెంట్' అనే అంశం మీద మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి. రామారావు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఇది మన ఆరోగ్యశాఖలో సమగ్రమైన, సాంకేతికత ఆధారిత కార్యక్రమం అని వివరించారు. ప్రసూతి సమయంలో మాతా, నవజాత శిశు మరణాలను తగ్గించడానికి, హై రిస్క్ ముందస్తు గుర్తింపు, ట్రాకింగ్, అధిక-రిస్క్ కేసులను సకాలంలో సూచించడం కోసం డిజిటల్ సాధనాలను ఉపయోగించి 6 ప్రధాన ప్రోటోకాల్లపై ఫ్రంట్లైన్ ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఇంటిగ్రేటెడ్ హై-రిస్క్ మేనేజ్మెంట్ కార్యక్రమంలో భాగంగా నాణ్యమైన ఎ.ఎన్.సి. చెకప్ లు , రక్తహీనత, రక్తపోటు, జ్వరం, ప్రసవానంతర రక్తస్రావం, శ్వాస ఆడకపోవడం తదితర విషయాలను డిజిటల్ ట్రాకింగ్, సపోర్ట్, లెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్స్, వాట్సాప్ ఆధారిత సపోర్ట్, రియల్-టైమ్ రిస్క్ అసెస్మెంట్, ట్రాకింగ్ కోసం డిజిటల్, కలర్-కోడెడ్ ప్రోటోకాల్ల ఉపయోగం గురించి క్షుణ్ణంగా లక్ష్య గుర్తింపు, అధిక - ప్రమాదకర కేసుల క్రమబద్ధమైన గుర్తింపు, గర్భధారణ ప్రేరిత రక్తపోటు, మధుమేహం, పోషకాహార లోపం యొక్క క్రమం తప్పకుండా పర్యవేక్షణ, సంరక్షణ కొనసాగింపు, నిపుణులచే ఏఎన్ సి తనిఖీలు, కమ్యూనిటీ స్థాయి నుండి ఉన్నత సౌకర్యాల వరకు ఫాలో-అప్, రిఫెరల్ సేవలను నిర్ధారించడం జరుగుతుందని, సంరక్షణ నాణ్యతను మెరుగుపరచడం, సత్వర సిఫార్సులను నిర్ధారించడం ద్వారా మాతా, శిశు మరణాలను గణనీయంగా తగ్గించడం ఏపి కార్యక్రమం లక్ష్యం అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి. రామారావు తెలిపారు. మెడికల్ శిక్షణ ఆఫీసర్లు డాక్టర్ కె. విద్యాసాగర్, డాక్టర్ శివప్రసాద్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఎ.ఎన్.ఎం.లకు శిక్షణ ఇచ్చారు.

### పాలియేటివ్ కేర్ యూనిట్ ను సందర్శించిన డి..ఎం.హెచ్.ఓ. రామారావు



జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రామారావు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి లోని ప్యాలియేటివ్ కేర్ కేంద్రం, ఫిజియోథెరపీ కేంద్రం, అసంక్రమిత వ్యాధుల విభాగం, క్షయవ్యాధి వార్డును సందర్శించారు. ఆయా విభాగాలలో అందుతున్న వైద్య సేవలు, రోగుల సంరక్షణ, నిర్వహణ రికార్డులను పరిశీలించారు. ప్యాలియేటివ్ కేర్ కేంద్రంలో దీర్ఘకాలిక రోగులకు నాణ్యమైన సేవలు అందించాలని, ఫిజియోథెరపీ కేంద్రంలో పరికరాలను సమర్థవంతంగా వినియోగించి రోగులకు మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. అసంక్రమిత క వ్యాధుల విభాగంలో మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, క్షయవ్యాధి వార్డులో రోగులకు సమయానికి మందులు అందిస్తూ చికిత్సను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. జిల్లాలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర శ్రామికుడికి ఘన సన్మానం



ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డు సిపిఐ కౌన్సిలర్ దండి రంగారావును అయోధ్య నగర్ కాలనీవాసులు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాలను అందజేసి శాలువాలతో సత్కరించారు. కాలనీ ప్రజలు చూపిన అభిమానంపై కౌన్సిలర్ దండి రంగారావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ ప్రతి కష్టసుఖాల్లో, ప్రాంత అభివృద్ధిలో నిరంతర సైనికుడిలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనపై చూపిన అభిమానానికి ధన్యుడిన అంటూ భావోద్వేగానికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ 396వ జయంతి వేడుకలు



**మంథని , ఫిబ్రవరి -19 నేటి శుభోదయ: చత్రపతి శివాజీ 396వ జయంతి సందర్భంగా మంథని పట్టణంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయం సమీపంలో గల శివాజీ విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థి జేఏసీ లీడర్ బెజ్జంకి డిగంబర్ , విశ్వ హిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు కొత్త శ్రీనివాస్, మంథని బాధ్యులు రావుల సతీష్ ,రాజమౌళి గౌడ్ ,గుండా శీను, కనుకుంట్ల స్వామి, తూర్పాటి రాము, రమేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.**

# శివాజీస్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

### కాకి ఈశ్వర్ ముదిరాజ్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 19:): చత్రపతి శివాజీ మహారాజ్ 396 జయంతి ఉత్సవాలు పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ మహేశ్వరం నియోజకవర్గ కేంద్రం లో చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర ముదిరాజ్. మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునుగపాటి నవీన్. గ్రామపంచాయతీ సభ్యులు టీ .మక్కా జి. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బంగారుగళ్ల లాజర్. ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గద గూటి జంగయ్య ముదిరాజ్. మహేశ్వరం గ్రామ పెద్దలు టి నాగేశ్వర్. ఏపూరి రాజు.ఏపూరి జంగయ్య. టి. జహంగీర్. టి రవి. తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచానికే ఆదర్శం అంబేద్కర్



### అన్ని వర్గాలకు గొప్పవరం భారత రాజ్యాంగం
### అంబేద్కర్ ఇంటి సందర్శన నా అదృష్టం
### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని, ఫిబ్రవరి-19 నేటి శుభోదయ: దేశంలోని బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం గొప్పగా ఆలోచన చేసి రాజ్యాంగం అందించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రపంచానికే ఆదర్శమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. గురువారం లండన్‌లోని ప్రపంచ మేధావి అంబేద్కర్ ఇంటిని ఆయన సందర్శించారు. ముందుగా ఆయన విగ్రహానికి నివాళులు అర్పించారు. 76ఏండ్ల క్రితం అన్ని వర్గాల కోసం అందించిన భారత రాజ్యాంగం మనకు వరంలాంటిందన్నారు. ఆనాడే భవిష్యత్ తరాల కోసం గొప్పగా ఆలోచన చేసిన గొప్ప మహనీయుడని ఆయన కొనియాడారు. ఎన్ని జన్మలెత్తినా అంబేద్కర్ రుణం తీర్చుకోలేమని ఆయన అన్నారు. అంబేద్కర్ ఇంటిని సందర్శించడం అదృష్టంగా బావిస్తున్నట్లు ఆయన ఈ సందర్బంగా చెప్పారు. నేటి యువత అంబేద్కర్ ఆలోచన విధానాలతో ముందుకు సాగాలని ఈ సందర్బంగా పిలుపునిచ్చారు.



# త్రివేణి లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల ప్రముఖ విద్యా సంస్థ త్రివేణి స్కూల్లో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. శివాజీ చిత్రపటానికి పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ పూలమాల అలంకరించి శివాజీ మహారాజ్ గొప్పతనం గురించి పిల్లలకు వివరించడం జరిగింది. శివాజీ మహారాజ్ 17 ఏళ్ల చిరుప్రాయంలోనే అనేక యుద్ధాలను చేస్తూ మొఘలుల దురాగతాలకు చరమగీతం పాడుతూ భారతదేశంలో మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన శివాజీ మహారాజ్ జీవితం ప్రతి ఒక్కరికి ఎంతో స్ఫూర్తిదాయకమని మనమంతా అతని అడుగుజాడల్లో నడవాలని ప్రిన్సిపాల్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ,వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.**

# ఘనంగా మంత్రి జూపల్లి కృష్ణారావు చిత్రపటానికి పాలాభిషేకం

### వాల్మీకి తాలూకా అధ్యక్షుడు పి రాజ్ కుమార్ నాయుడు
### చిన్నంబావి మండల వాల్మీకి అధ్యక్షుడు ఉమేష్ నాయుడు



వనపర్తి జిల్లా నేటి శుభోదయ : చిన్నంబావి మండలం బీసీ సామాజిక వర్గ వాల్మీకి ముద్దు బిడ్డ అయిన రెడ్డి జ్యోతి సత్యంకు కొల్లాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ పదవి ఇచ్చినందుకు గాను చిన్నంబావి మండల వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు చిత్ర పటానికి ఘనంగా పాలాభిషేకం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం మండల అధ్యక్షుడు ఉమేష్ నాయుడు మాట్లాడుతూ జూపల్లి కృష్ణారావు వాల్మీకిలను సోదరా భావంతో చూస్తూ ఇటీవల కొల్లాపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ తరపున కౌన్సిలర్ గా పోటీ చేసి ఘన విజయం సాధించిన వాల్మీకి ముద్దు బిడ్డ రెడ్డి సత్యం జ్యోతి కి మున్సిపల్ చైర్మన్ పదవి ఇవ్వడం మా వాల్మీకులను ఉన్నత పదవితో గౌరవించడం శుభ పరిమాణమని మంత్రి జూపల్లి కృష్ణారావుకు మరోమారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వాల్మీకి సోదరులకు మంత్రి జూపల్లి కృష్ణారావు మున్సిపాలిటీ చైర్మన్ అవకాశం కల్పించి వాల్మీకిల పక్షాన నిలబడడం ఆదర్శనీయమని, జూపల్లి కృష్ణారావు వాల్మీకిలను గుర్తించి కొల్లాపూర్ మునిపల్స్ చైర్మెన్ పదవి ఇవ్వడం చాలా సంతోషకరమని ఇప్పటి వరకు కొల్లాపూర్ మున్సిపాల్టీలో వాల్మీకి బోయలకు మొట్ట మొదటి సరిగా చైర్మెన్ పదవి ఇచ్చిన మంత్రి జూపల్లి కి రుణపడి ఉంటామని హర్షం వ్యక్తం చేసారు. అనంతరం వాల్మీకి తాలూకా అధ్యక్షుడు పి. రాజుకుమార్ నాయుడు మాట్లాడుతూ జూపల్లి కృష్ణారావు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని అందుకే ఈ రోజు కొల్లాపూర్ మున్సిపల్ చైర్మెన్ పదవి వాల్మీకి బోయ బిడ్డకు రావడం జరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో అత్యధిక సంఖ్యలో వాల్మీకిల ఉన్నత అవకాశాలు కల్పిస్తూ మాజాతి మనుగడకు కృషి చేయాలన్నారు. అనంతరం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గంగారి శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గంలో రాజకీయంగా గుర్తింపు లేని వాల్మీకి కులాని గుర్తించి కొల్లాపూర్ మునిపల్స్ ఎన్నికలో విజయం సాధించిన రెడ్డి జ్యోతి సత్యంకు మున్సిపల్ చైర్మన్ పదవి ఇవ్వడం వాల్మీకి బోయ బిడ్డలు గర్వించదగ్గ విషయమని, బోయలను రాజ్యాధికారం వైపు నడిపిస్తున్న ఏకైక నాయకుడు మన మంత్రి జూపల్లి కృష్ణారావు అని ఈ సందర్భంగా మంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల అన్ని గ్రామాల వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.

# చిన్నంబావి మండలంలో 108/102 అంబులెన్స్ సేవలు

### ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ కె రవి



వనపర్తి జిల్లా నేటి శుభోదయ: చిన్నంబావి మండల కేంద్రంలోని 108/102 అంబులెన్సను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఉమ్మడి జిల్లాల ప్రోగ్రామ్ మేనేజర్ కే.రవి అంబులెన్స్ లోని వివిధ రకాల పరికరాల పనితీరు మరియు మందులను పరిశీలించడం జరిగింది. 108 అంబులెన్స ద్వారా ప్రజలకు అత్యుత్తమ సేవలను అందిస్తున్నామని ప్రమాద బాధితులను ఆపదలో ఉన్న వారిని వెంటనే దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రజలు ఎలాంటి అత్యవసర పరిస్థితి ఉన్న 108 కు కాల్ చేసి ఈ సేవలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ మెహబూబ్, రత్నమయ్య, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ శ్రీధర్, పైలెట్ రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదర, సోదరీమణులందరికీ రంజాన్ నెల ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ



ఢిల్లీ, ఏలూరు, నేటి శుభోదయ ::: పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ఏలూరు పార్లమెంటు పరిధిలోని ముస్లిం సోదర, సోదరీమణులకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజుల పాటు నియమ నిష్ఠలతో కఠిన ఉపవాసాలు పాటిస్తూ ముస్లిం సోదరులు చేసే ప్రార్థనలు ఫలించాలని, వారి కుటుంబాలతో పాటు రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండే విధంగా అల్లా దీవెనలు లభించాలని కోరుకుంటున్నట్లు ఎంపీ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. దుష్ట శక్తులను పారద్రోలి, సమాజంలో సుఖ శాంతులు, సౌభ్రాతృత్వం పెంపొందాలని భగవంతుని ప్రార్థించాల్సిందిగా ఎంపీ కోరారు.

# కందుకూర్ ఎక్స్ రోడ్డు వద్ద డ్రైనేజీ పనులు ప్రారంభించిన

### సర్పంచ్ సరికొండ పాండు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 19:) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని కందుకూరు గ్రామ సర్పంచ్ సరికొండ పాండు మాట్లాడుతూ...కందుకూర్ ఎక్స్ రోడ్ లో అర్జున్ కిరాణాస్ వెనుక డ్రైనేజ్ సిస్టం లేక అక్కడ నివసిస్తున్న వారు ఇబ్బంది పడుతున్నారని తెలిసి వారి సమస్యను పరిశీలించి కటిక సువర్ణ ఇంటి నుంచి పూతల రమేష్ ఇంటిదాకా నూతనంగా డ్రైనేజ్ను కందుకూరు సర్పంచ్ సరికొండ పాండు ఆధ్వర్యంలో మరియు ఉపసర్పంచ్ సౌడపు మమత వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెద్దలు సరికొండ జగన్ పాముల శ్రీశైలం, సరికొండ జగన్ కందుకూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చౌడపు వెంకటేష్ గౌడ్ వార్డ్ మెంబర్లు నిమ్మ రాజశేఖర్ రెడ్డి, మొట్ట రమేష్, కన్నాడి నరసింహ, సిరిగిరి కవిత జంగా చారి, మరియు పెద్దలు జంగా చారి, నవీన్ కుమార్ , శ్రీనివాస్ గౌడ్, ఎడ్ల మహేందర్, కొమ్మ గళ్ళ రాజు కటికే శివ, కటిక సువర్ణ, తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇల్లు గ్రామ సర్పంచ్ జర్నీగల తులసి సత్యనారాయణ చేతుల మీదుగా భూమి పూజ



సదాశివపేట ఫిబ్రవరి 19 నేటి శుభోదయ ప్రతినిధి : మండలంలోని నిజాంపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గ్రామ సర్పంచ్ జర్నీగల తులసి సత్యనారాయణ చేతుల మీదుగా భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తులసి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామంలో ఏడు మంది లబ్ధిదారులకు కోట సరళ, సాలె పద్మ, కలుపవూరు పద్మ, పొట్టి రాధమ్మ, జంగిలి సుశీల, కె పద్మ, కొత్తగూడ దశరథ్ ల ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసమే పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు నల్లబాలు, మంగలి నర్సమ్మ, కుమ్మరి అనంత కృష్ణ, కొత్తవల్ల శేఖర్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, శ్యామల, గోపాల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శైలేందర్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ ప్రతీక్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ ఎస్ ఎస్ అమలు

### - పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఫిబ్రవరి 25 నుండి మార్చి18 వరకు ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని 66 పరీక్ష కేంద్రాలలో నిర్వహించే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు సెక్షన్ 163 బిఎన్ ఎస్ ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించనునట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు చేతుల మీదుగా చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ



సదాశివపేట ఫిబ్రవరి 19 నేటి శుభోదయ ప్రతినిధి : మండలం నగ్సన్ పల్లి గ్రామంలో చత్రపతి శివాజీ 396వ జయంతి పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ కాశిపురం రవికుమార్ మరియు గ్రామ యువకులు పెద్దలు అందరి సమక్షంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు గారి చేతుల మీదుగా చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రఘునందన్ రావు మాట్లాడుతూ చత్రపతి శివాజీ గారి జీవితం గురించి వివరించడం జరిగింది అదే రకంగా గ్రామంలోని ప్రధాన రహదారి ఇబ్బందికరంగా ఉండడంతో నేషనల్ హైవే నుండి గ్రామం వరకు ప్రధానమంత్రి సడక్ యోజన పథకం కింద రోడ్డు మంజూరు చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది అదే రకంగా 10 లక్షలు నూతన డ్రైనేజీ కోసం మంజూరు ఇస్తున్నట్టుగా హామీ ఇవ్వడం జరిగింది ఎస్టిమేషన్ తీసుకుంటే వెంటనే డబ్బులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని తెలపడం జరిగింది అదే రకంగా గ్రామ యువకులు పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలుపడం జరిగింది



గతంలో ఇద్దరు పిల్లలను పెంచి పోషించడానికి ఇబ్బందికరంగా ఉండేది కానీ ఇప్పుడు అలాంటి ఇబ్బందులు ఏమి లేవు కాబట్టి ప్రతి ఒక్కరు కూడా ముగ్గురు పిల్లల్ని కణాలని ఒక్కరిని దేశం కోసం ధర్మం కోసం పనిచేసే విధంగా చూడాలని తెలపడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి గారు జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శులు పోచారం రాములు ఓదెల మాణిక్యరావు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కర్ణం ఆదిత్య గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ డైరెక్టర్ పెద్ద గొల్ల నగేష్ గ్రామ సర్పంచ్ కాశీపురం రవికుమార్ గ్రామ ఉపసర్పంచ్ పాలాడి ప్రశాంత్ మరియు గ్రామ వార్డు సభ్యులు రవి, లతా ,సుమిత్ర, మంగమ్మ, నర్సింలు , సుధా, నర్సింలు గౌడ్ , మరియు గ్రామ మాజీ సర్పంచ్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ మాజీ వార్డ్ మెంబర్లు గ్రామ పెద్దలు గ్రామ యువకులు మహిళలు తదితరులు పాల్గొనడం జరిగింది

# విజ్ఞాన్ గ్రూప్ అఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో ఐఏఎస్,ఐపీఎస్... ఫౌండేషన్ కార్యక్రమం ప్రారంభం

### విజయవంతం చేయాలని కోరిన చైర్మన్ డా.పగిడాల జలంధర్ రెడ




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 19 (నేటి శుభోదయ) భువనగిరి పట్టణంలోని విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో ఈనెల 21 తేదీన శనివారం రోజున సాయి కన్వెన్షన్ హాల్లో ఐఏఎస్, ఐపీఎస్...ప్రోగ్రాం ప్రారంభం జరుగుతుందని దీనికి పలువురు ముఖ్య అతిథులుగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్, మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్,జిల్లా ఎస్పీ అక్షాంష్ యాదవ్ , అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు,జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహమ్మద్ అవెజ్ చిస్తి ,డీఈవో సత్యనారాయణ, స్వర్ణ గిరి ట్రస్ట్ చైర్మన్ రామారావు,ప్రధాన వక్తగా సుద్దాల అశోక్ తేజ, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేష్, విద్యార్థులు తల్లిదండ్రులు, అధిక సంఖ్యలో పాల్గొంటున్నారని విజయవంతం చేయాలని కోరారు.

## వ్యవసాయ రంగ బలోపేతానికి డీలర్లకు డిప్లమో శిక్షణ ప్రారంభం




సంగారెడ్డి, ఫిబ్రవరి 19 నేటి శుభోదయ ప్రతినిధి : వ్యవసాయ రంగంలో డీలర్ల సామర్థ్యవృద్ధి లక్ష్యంగా నిర్వహిస్తున్న "డిప్లమో ఇన్ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ సర్వీస్ ఫర్ ఇన్‌పుట్ డీలర్స్" కార్యక్రమం గురువారం పిడి, ఆత్మ కార్యాలయంలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం అనేక పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తున్నదని తెలిపారు. వ్యవసాయ శాఖలో ఏఈవోలు, ఏవోలు వంటి సిబ్బంది ఉన్నప్పటికీ ప్రతి రైతు వరకు సమగ్ర అవగాహన చేరడానికి పారా ఎక్స్టెన్షన్ పర్సనల్ పాత్ర కీలకమని పేర్కొన్నారు.



ఇన్‌పుట్ డీలర్లు వ్యవసాయ రంగంలో కీలక సలహాదారులుగా వ్యవహరించగలరని, ఈ డిప్లమో కార్యక్రమం ద్వారా వారి పరిజ్ఞానం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. కార్యక్రమానికి స్వచ్ఛందంగా నమోదు చేసుకుని ముందుకు వచ్చిన డీలర్లను అభినందిస్తూ, 48 సెక్షన్లలో ట్రైనర్లు ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. అన్ని సెషన్లను క్రమంగా హాజరై, వినడంతో పాటు పరస్పర చర్చల ద్వారా మరింత జ్ఞానం సంపాదించుకోవాలని సూచించారు. రైతులకు నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించడం, నానో వ్యవసాయ సాంకేతికతలను విస్తరించడం, కొత్త వంగడాలు, కొత్త పంట రకాలు, ఆయిల్ పామ్ వంటి ఉద్యాన పంటలపై సరైన అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. రైతులు తమ సందేహాల నివృత్తి కోసం ముందుగా డీలర్లను సంప్రదిస్తారని, అందువల్ల ముందస్తు పరిజ్ఞానం కలిగి ఉండటం ద్వారా రైతులకు సముచిత సలహాలు, సూచనలు ఇవ్వగలరని అన్నారు. తద్వారా లాభదాయక పంటల సాగు వైపు రైతులను దారితీసే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, డీలర్లు, ట్రైనర్లు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రపంచ కుబేరుల రైస్ ఇది

అమరావతి, హైదరాబాద్, నేటి శుభోదయ ::: సాధారణంగా మన ఇళ్లలో వాడే బియ్యం కిలో రూ. 50 నుండి రూ. 150 వరకు లభిస్తాయి. బాస్మతి రకం అయితే మరో రూ. 100 అదనంగా ఉండవచ్చు. అయితే, ప్రపంచంలో కిన్‌మెమాయ్ ప్రీమియం అనే ఒక ప్రత్యేక రకమైన బియ్యం ఉంది. దీని ధర వింటే చాలా మంది ఆశ్చర్యపోతారు. జపాన్‌కు చెందిన ఈ బియ్యం కిలో కొనాలంటే ఒక బ్రాండెడ్ స్మార్ట్‌ఫోన్ కొనేంత డబ్బు వెచ్చించాలి. ఇది ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన బియ్యంగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించుకుంది. జపాన్‌లోని టోయో రైస్ కార్పొరేషన్ ఈ ఖరీదైన బియ్యాన్ని ఉత్పత్తి చేస్తోంది. 2016లోనే దీనికి ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన బియ్యంగా గుర్తింపు లభించింది. మార్కెట్‌ను బట్టి కిలో బియ్యం ధర సుమారు 12,500 నుండి 15,000 రూపాయల వరకు ఉంటుంది. కేవలం ధర మాత్రమే కాదు, దీన్ని పండించే విధానం, ప్రాసెసింగ్ పద్ధతి కూడా ఎంతో విలక్షణంగా ఉంటుంది. కిన్‌మెమాయ్ ప్రీమియం బియ్యం అనేది ఏదో ఒక రకమైన బియ్యం కాదు. జపాన్‌లోని గున్మా, నాగనో, నీగాటా వంటి ప్రాంతాల్లో పండే కోషిహికారీ, పికామారు వంటి ఐదు రకాల మేలైన బియ్యం రకాలను కలిపి దీన్ని తయారు చేస్తారు. ఈ కలయిక దాని ప్రత్యేకతకు ప్రధాన కారణం. దీని ఉత్పత్తిలో ఆరు నెలల నిరీక్షణ కీలక పాత్ర పోషిస్తుంది.



బియ్యం కోత కోసిన వెంటనే మార్కెట్‌లోకి రావు. వీటిని దాదాపు ఆరు నెలల పాటు ప్రత్యేక పరిస్థితులలో నిల్వ చేస్తారు. ఈ ప్రక్రియ వల్ల బియ్యం రుచి, ఆకృతి గణనీయంగా మెరుగుపడతాయని టోయో రైస్ కార్పొరేషన్ చెబుతోంది. ఇది దాని ప్రత్యేకమైన రుచికి, నాణ్యతకు పునాది వేస్తుంది. ప్రత్యేక పాలిష్ విధానం కూడా కిన్‌మెమాయ్ ప్రీమియం బియ్యం యొక్క మరో ప్రత్యేకత. దీని కోసం పేటెంట్ పొందిన ఒక ప్రత్యేకమైన బఫింగ్ ప్రక్రియను ఉపయోగిస్తారు. ఈ పద్ధతి బియ్యం పైపొరను తొలగించినప్పటికీ, అందులోని ముఖ్యమైన పోషక విలువలు ఏమాత్రం నష్టపోకుండా కాపాడుతుంది. దీని వల్ల బియ్యం సహజసిద్ధమైన మంచి గుణాలను నిలుపుకుంటుంది. అద్భుతమైన రుచితో అలరారే ఈ బియ్యంతో అన్నం వండితే అది స్ఫటికాల్లా మెరుస్తుంది. దీని రుచి కొంచెం తియ్యగా, వెన్నలాగా నోట్లో వేసుకోగానే కరిగిపోయేలా ఉంటుందని బియ్యం రుచి చూసిన భోజన ప్రియులు చెబుతుంటారు. ఈ ప్రత్యేకమైన రుచి అనుభవం దీనిని సాధారణ బియ్యం నుండి వేరు చేస్తుంది. కిన్‌మెమాయ్ ప్రీమియం బియ్యం లగ్జరీ గిఫ్ట్‌గా ప్రాచుర్యం పొందింది. టోయో రైస్ కార్పొరేషన్ ఏడాదికి కేవలం 1000 బాక్సులను మాత్రమే ఉత్పత్తి చేస్తుంది. ఈ పరిమిత ఉత్పత్తి దాని విలువను మరింత పెంచుతుంది. జపాన్‌లో దీన్ని ప్రతిరోజూ తినే ఆహార పదార్థంగా కాకుండా, అత్యంత ఖరీదైన, విలాసవంతమైన కానుకగా ఇతరులకు ఇస్తుంటారు. ఒక సాధారణ ఆహార పదార్థం కూడా సరైన నైపుణ్యం, ప్రత్యేక పద్ధతులు తోడైతే ఎలా గిన్నిస్ రికార్డు సృష్టిస్తుందో చెప్పడానికి కిన్‌మెమాయ్ ప్రీమియం ఒక నిదర్శనం.

## రాష్ట్రస్థాయి సీఎం కప్పు కు ముగ్గురు మల్లెమడుగు విద్యార్థులు ఎంపిక



ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: ఇటీవల సర్దార్ పటేల్ స్టేడియం ఖమ్మంలో జరిగిన సిఎం కప్ జిల్లాస్థాయి ఫుట్ బాల్ క్రీడలో బాలికల విభాగం నుండి బాలుర విభాగం నుండి జిల్లా స్థాయిలో గోల్డ్ మోడల్ సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్లెమడుగు 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు కె.అనిత, ఏ.వెన్నెల, ఎం.జానీ లు రాష్ట్రస్థాయి సీఎం కప్ ఫుట్ బాల్ ఛాంపియన్షిప్ కు ఎంపికై శుక్రవారం నుండి ఆదివారం వరకు హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో ఖమ్మం జిల్లా టీం నుండి పాల్గొంటున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. సాంబమూర్తి, పిడి బియ్యని కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. అనిత గతంలో రాష్ట్రస్థాయి సీఎం కప్ గోల్డ్ మెడల్, రాష్ట్రస్థాయి జూనియర్ ఫుట్బాల్ ఛాంపియన్షిప్లో సిల్వర్ మెడల్, రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ ఫుట్బాల్ ఛాంపియన్షిప్లో కాంస్య పథకం, వెన్నెల జానీ రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ ఛాంపియన్షిప్లో పాల్గొన్నారని వారు తెలియజేశారు, రాష్ట్రస్థాయి సీఎం కప్ ఫుట్బాల్ ఛాంపియన్షిప్ కి ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు సాంబమూర్తి, ఉపాధ్యాయులు కృష్ణవేణి, శారద , హేమలత, స్వర్ణలత, సుధాకర్, బ్రహ్మచారి,అమ్మాజీ, దేవ మనమ్మ, వెంకటేశ్వర్లు, సుజాత, అరుణ బాలమణి, రాజకుమారి, జానమ్మ నవీన్ సాహూ, సురంగా అభినందించగా, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు అలివేణి, 59, 60 డివిజన్ కార్పొరేటర్స్ లలితా రాణి, నిరంజన్ కుమార్, గ్రామ పెద్దలు ఫీట్ల కృష్ణమూర్తి, బోజడ్ల సూర్యం, కృష్ణ, జానీ మియా, వెంకయ్య, వైకుంఠ చారి, తాటికొండ శ్రీనివాస్, తిరుపతిరావు, సైదులు, బట్టబోతుల సతీష్ తదితరులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు .



## పరీక్షల దృష్ట్యా చదువుపై పూర్తి ఏకాగ్రత పెట్టాలి

**- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**



సంగారెడ్డి, ఫిబ్రవరి 19 నేటి శుభోదయ ప్రతినిధి : పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు చదువుపై పూర్తి దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. గురువారం కలెక్టర్ పుల్కల్ మండలం గొంగ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు సింగూర్ మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. గొంగ్లూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో తరగతి గదులు, వాష్ రూములు, పాఠశాల ఆవరణ, తదితరాలను పరిశీలించారు. విద్యార్థులతో మమేకమై మధ్యాహ్న భోజనంపై ఆరా తీశారు. భోజనం నాణ్యత, మెనూ వివరాలను తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడిన కలెక్టర్, రోజువారీ స్పెషల్ క్లాసులు నిర్వహిస్తున్నారా, స్నాక్స్ అందిస్తున్నారా అని ప్రశ్నించగా, విద్యార్థులు తరగతులు సక్రమంగా జరుగుతున్నాయని, స్నాక్స్ ఇస్తున్నారని తెలిపారు. పరీక్షలుసమీపిస్తున్నందున సమయాన్ని సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో చదివి మంచి ఫలితాలు సాధించాలని హితవు పలికారు. పాఠశాలలోని మరుగుదొడ్లను పరిశీలించిన కలెక్టర్, శుభ్రత లోపంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతిరోజు మరుగుదొడ్లు శుభ్రం చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సింగూర్ గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులను పలకరించి పాఠ్యాంశాల పురోగతిపై ప్రశ్నించారు. సిలబస్ పూర్తిచేసి, పునరావృతం ద్వారా మెరుగైన ప్రతిభ కనబర్చాలని సూచించారు. ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ప్రోత్సహించారు. అనంతరం బస్వాపూర్ గ్రామ శివారులో నిర్మాణంలో ఉన్న "యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల" పనుల పురోగతిని పరిశీలించారు. పనులను వేగవంతం చేయడంతో పాటు నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట తహసీల్దార్, పంచాయతీ సెక్రటరీ, పోలీస్ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## నూతన ల్యాబ్ టెక్నీషియన్లకు ఇండక్షన్ ట్రైనింగ్ శిక్షణ

**జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్**



పెద్దపల్లి , ఫిబ్రవరి -19, నేటి శుభోదయ: పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా అధికారుల కార్యాలయ సముదాయ భవనము లోని (ఐడిఓసి) మినీ సమావేశం మందిరంలో ఆరోగ్య శాఖ లో కొత్తగా ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగం పొందిన వారికి ఇండక్షన్ ట్రైనింగ్ నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన డయాగ్నొసిస్ పరీక్షలను నిర్వాహించే విధానం, రికార్డ్స్ నిర్వహణ, నాణ్యతా యుత రిపోర్టులు పొందే లాగా రక్త పరీక్షలు నిర్వహించే విధానం, రక్త నమూనాలను సరిగా సేకరించడం వాటిని సరైన విధంగా తెలంగాణ డయాగ్నొస్టిక్ కేంద్రం కు పంపించే విధానం గురించే శిక్షణ అందించారు. శిక్షణలో ముఖ్యంగా ల్యాబ్ టెక్నీషియన్‌లు, రికార్డ్స్ మెయింటెనెన్స్, రక్త నమూనాల సేకరణ తదితర అంశాలలో నైపుణ్యాలు పెంపొందించడానికి గైడ్ చేయడమైంది. డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ... ల్యాబ్ టెక్నీషియన్‌లు పౌరుల ఆరోగ్య భద్రతకు కీలక పాత్ర పోషిస్తారని, వారి నైపుణ్యాలు క్వాలిటీ రిపోర్టుల ప్రాప్తికి దోహదం చేయవలసిన అవసరం ఉందని వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారితో పాటు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ బి. రాజమౌళి, డాక్టర్ బి. కిరణ్ కుమార్, ఉమా మహేశ్వర్ ఇంచార్జి ఏ ఎం ఓ, సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడల్లో నిజామాబాద్ జిల్లా "భవిత" విద్యార్థుల ప్రతిభ

**చిన్నారులను అభినందించిన కలెక్టర్**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 19 నేటి శుభోదయ : పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల క్రీడా పోటీల్లో నిజామాబాద్ జిల్లాలోని భవిత కేంద్రాలకు చెందిన చిన్నారులు ప్రతిభ చాటారు. గురువారం వారు కలెక్టరేట్ లో జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠిని ఆమె ఛాంబర్ లో కలిసి,రాష్ట్ర స్థాయి పోటీలలో సాధించిన మెడల్స్,బహుమతులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చిన్నారులను పేరుపేరున అభినందిస్తూ,వారితో ఫోటో సెషన్ లో పాల్గొన్నారు. భవిత కేంద్రాల విద్యార్థులను రాష్ట్ర స్థాయి పోటీలకు తీర్చిదిద్దిన ఐ.ఆర్.పీలు,ఇతర అధికారులను కూడా అభినందించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం ఉద్దేశించిన భవిత కేంద్రాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. సాధారణ విద్యార్థులకు సమానంగా భవిత కేంద్రాలలో ప్రతి విద్యార్థికి సమాన అవకాశాలు,ప్రోత్సాహం అందించబడతాయని అన్నారు. విద్యార్థులను అభినందించిన వారిలో డీఈఓ అశోక్ తదితరులు ఉన్నారు.

## కో ఆప్షన్ సభ్యుల ఎంపికపై ఆశా వహుల ఎదురుచూపులు



నేటి శుభోదయ వికారాబాద్ 19 ఫిబ్రవరి :: వికారాబాద్ పట్టణ రాజకీయాల్లో మున్సిపాలిటీలో కో-ఆప్షన్ సభ్యుల ఎంపికపై ఆసక్తికర చర్చలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో కో-ఆప్షన్ రేసులో షేక్ గౌస్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పనిచేస్తూ వివిధ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్న షేక్ గౌస్‌కు కో-ఆప్షన్ అవకాశం దక్కే అవకాశాలపై స్థానికంగా చర్చ జరుగుతోంది. ముఖ్యంగా వార్డు ప్రజలతో సన్నిహితంగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయడం ఆయనకు బలంగా మారిందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వార్డులో విద్యుత్ స్తంభాల ఏర్పాటు, వీధి లైట్ల అమరిక, బోర్లు త్రవ్వించడం వంటి అభివృద్ధి పనుల ద్వారా ప్రజలకు తాగునీరు మరియు మౌలిక సదుపాయాలు అందేలా ప్రయత్నించినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ పనుల కారణంగా ప్రజల్లో ఆయనపై మంచి అభిప్రాయం ఏర్పడింది. దీంతో కాంగ్రెస్ అధిష్టానం ఆయన సేవలను గుర్తించి కో-ఆప్షన్ సభ్యునిగా అవకాశం కల్పించాలని వార్డు ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అయితే తుది నిర్ణయం పార్టీ నాయకత్వం మరియు మున్సిపల్ రాజకీయ సమీకరణాలపై ఆధారపడి ఉండడంతో, కో-ఆప్షన్ ఎంపికపై ఆసక్తి కొనసాగుతోంది.


## సంక్షేమ డైరీ ఆవిష్కరించిన డిఇఆర్ భాను ప్రకాష్



గజ్వేల్, ఫిబ్రవరి 19 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్షేమ డైరీ మరియు క్యాలెండర్ ను గజ్వేల్ డివిజనల్ ఇంజనీర్ డి.ఇ.ఆర్ భాను ప్రకాష్ ఆవిష్కరించారు. ఈ డైరీ తో పాటు క్యాలెండర్ ను ఆవిష్కరణ కార్యక్రమంలో ములుగు ఎ.డి.ఇ శ్రీనివాస్, ఎ.ఇ కమర్షియల్ బాబయ్య, గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు కే సత్యం, జనరల్ సెక్రటరీ వై యాదగిరి, ఉపాధ్యక్షులు మరాఠీ కృష్ణమూర్తి పాల్గొన్నారు. అసోసియేషన్ సభ్యుల సమక్షంలో సంక్షేమ డైరీని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పరశురాం, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## తాజ్ పూర్ లో యాక్టివ్ కేస్ ఫైండింగ్స్

**ఏసీఎఫ్ ప్రత్యేక హెల్త్ క్యాంప్**




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి19 ( నేటి శుభోదయ)వనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా చేపడుతున్న యాక్టివ్ కేస్ ఫైండింగ్స్ కార్యక్రమం కింద ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఇటీవల డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ గారు తమ సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ లో ఈ హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా నోడల్ అధికారి డీటీసీఓ డాక్టర్ వంశీకృష్ణ హాజరై గ్రామ ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. క్యాంప్‌లో భాగంగా గ్రామ ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ముఖ్యంగా క్షయ, జ్వరాలు, రక్తపోటు, షుగర్ వంటి వ్యాధులను ముందుగానే గుర్తించి చికిత్స అందించడమే ఈ ఏసీఎఫ్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో ఆరోగ్య శిబిరం నిర్వహించిన వైద్య బృందానికి మరియు సహకరించిన గ్రామ పంచాయతీ కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజల ఆరోగ్యం కోసం ప్రతి నెల లేదా రెండు నెలలకొకసారి ఇటువంటి హెల్త్ క్యాంపులు నిరంతరం నిర్వహించాలని సూచించారు. ప్రజలకు అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని వైద్య సిబ్బందిని కోరారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే గర్భిణీ స్త్రీలకు సాధారణ ప్రసవాలు జరిగేలా ప్రభుత్వ వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. గ్రామ స్థాయిలో ముందస్తు పరీక్షలు పెంచితే అనేక రోగాలను ప్రారంభ దశలోనే నియంత్రించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ప్రభుత్వ వైద్య బృందం, ఆరోగ్య కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## మల్బరి సాగు, పట్టు పురుగుల పెంపకంతో రైతులకు అధిక ఆదాయం : శాస్త్రవేత్తలు




ఖమ్మం, వైరా, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, వైరా మండలంలోని రెబ్బవరం గ్రామంలో మల్బరి పంట సాగు, పట్టు పురుగుల పెంపకం పై రైతులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో రైతు అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రాంతీయ రైతులు పెద్ద సంఖ్యలో హాజరై శాస్త్రీయ పద్ధతులపై మార్గదర్శకత్వం పొందారు. సదస్సులో ములుగు సిఎస్ బి శాస్త్రవేత్త డాక్టర్ భువన మాట్లాడుతూ మల్బరి పంటను శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేసి పట్టు పురుగుల పెంపకం చేపడితే తక్కువ వ్యయంతో అధిక ఆదాయం పొందే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా పట్టు పరిశ్రమ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. పట్టు పురుగుల పెంపకంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, గృహాల పరిశుభ్రత, ఉష్ణోగ్రత--ఆర్ద్రత నియంత్రణ, సమయానికి ఆహారం అందించడం వంటి అంశాలపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు. పట్టు పురుగుల్లో సాధారణంగా కనిపించే రోగాలు, వాటి లక్షణాలు, నివారణ చర్యలపై కూడా శాస్త్రవేత్తలు వివరించారు. మరో శాస్త్రవేత్త డాక్టర్ రాఘవేంద్ర మాట్లాడుతూ మల్బరి తోటల సమగ్ర నిర్వహణ, ఎరువుల వినియోగం, నీటి పారుదల, ఆకుల నాణ్యత మెరుగుదల వంటి అంశాలపై రైతులకు సూచనలు ఇచ్చారు. అలాగే పట్టు పురుగుల పెంపకం విధానం, సరైన సమయంలో పట్టు గుళ్ళ తీత, మార్కెటింగ్ పద్ధతులపై రైతులకు ఉపయోగకరమైన మార్గదర్శకత్వం అందించారు. ఖమ్మం పట్టు పరిశ్రమ ఉపసంచాలకులు ముత్యాలు మాట్లాడుతూ మల్బరి సాగు, పట్టు పురుగుల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలు, రాయితీలు, సబ్సిడీ అవకాశాలను రైతులకు వివరించారు. కొత్తగా పట్టు పరిశ్రమలోకి రావాలనుకునే రైతులు ప్రభుత్వ సహాయాన్ని వినియోగించుకొని ఆదాయం పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ పట్టు పరిశ్రమ అధికారులు కామేశ్వరరావు, దేవరాజు తదితరులు పాల్గొని రైతులకు సాంకేతిక సలహాలు అందించడంతో పాటు వారి సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమం రైతుల్లో మల్బరి సాగు, పట్టు పురుగుల పెంపకంపై ఆసక్తి పెంపొందించడంతో విజయవంతంగా ముగిసింది.



## భౌతిక శాస్త్ర ప్రతిభా పరీక్షలో ఆరెంద ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి ప్రతిభ



మంథని, ఫిబ్రవరి-19 నేటి శుభోదయ: మంథని మండలంలో బుధవారం నిర్వహించిన మండల స్థాయి భౌతిక శాస్త్ర ప్రతిభా పరీక్షకు మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల్లో శాస్త్ర విజ్ఞానంపై ఆసక్తి పెంపొందించడం, ప్రతిభావంతులను గుర్తించడం లక్ష్యంగా ఈ పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్షలో ఆరెంద ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి (ఇంగ్లీష్ మీడియం) చదువుతున్న తిప్పని ఆకాశ్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. మొత్తం 50 మార్కులకు గాను 44 మార్కులు సాధించి మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చాడు. ఆకాశ్ సాధించిన విజయంపై పాఠశాల హెచ్‌ఎం నరసింహారావు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. మండల స్థాయిలో మొదటి స్థానం సాధించిన నేపథ్యంలో ఈ నెల 23న జరగనున్న జిల్లా స్థాయి భౌతిక శాస్త్ర ప్రతిభా పోటీలకు ఆకాశ్ ఎంపికయ్యాడు. జిల్లా స్థాయి పోటీల్లోనూ మెరుగైన ఫలితాలు సాధించేలా భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు పద్మజ ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. పరీక్షలకు అవసరమైన సిలబస్, మోడల్ ప్రశ్నలు, సమస్య పరిష్కార విధానాలపై ప్రత్యేకంగా దృష్టి సారించి ప్రిపరేషన్ కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం నరసింహారావు ఆకాశ్‌కు ఆర్థిక సహాయం అందించి మరింత ప్రోత్సహించారు. విద్యార్థి పట్టుదలతో చదువుకుంటే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీలత, సువార్త, గియశోద్దీన్, వోడ్నాల సహేందర్, మమత, శ్రీవాణి, శ్రీలత, సీఆర్పీ మల్లన్న, అమన్ పాల్గొన్నారు.

## కళాశాలలో సెకండ్ లాంగ్వేజ్ పట్ల అడుగు అడుగున నిర్లక్ష్యమే

**ఫ్యాకల్టీ పోస్టుల పేరుతో అంతా మోసమే**

**ఇదంతా పేరెన్నికగన్న కళాశాలలే**

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం ఉమ్మడి జిల్లాలో పేరెన్నిక గల డిగ్రీ కళాశాలలో సెకండ్ లాంగ్వేజ్ లకు అధ్యాపకులను నియమించని పరిస్థితి ఉంది. కళాశాల ఆరంభం నుంచి ఎన్నో ఏళ్లగా నడపబడుతున్న కళాశాలలో సెకండ్ లాంగ్వేజ్ సంస్కృతి హిందీ, ఉర్దూ వంటి వాటికి అధ్యాపకులను నియమించకుండా నడుపుతున్నారు. పైన చెప్పబడిన ఉర్దూ, హిందీ సాంస్క్రిట్ వంటి భాషలు సెకండ్ లాంగ్వేజ్ చదువుకునే విద్యార్థులు వారంతట వారే పరీక్షలకు ప్రిపేర్ కావాల్సిన అవసరం ఏర్పడుతోంది. కొందరు విద్యార్థులు మార్కులు ఎక్కువ స్కోర్ చేయవచ్చునని తెలుగు ను సెకండ్ లాంగ్వేజ్ గా ఎన్నుకోకుండా సాంస్క్రిట్ కి ప్రాధాన్యత ఇస్తున్నారు. మరికొందరు మైనార్టీ చెందిన విద్యార్థిని, విద్యార్థులు హిందీని సెకండ్ లాంగ్వేజ్ గా ఎన్నుకుంటున్నారు. ఎవరో కొద్దిమంది తమకున్న ఉర్దూ పరిజ్ఞానం దృశ్య సెకండ్ లాంగ్వేజ్ గా ఉర్దూ నేర్చుకుంటున్నారు. జిల్లాల లోని సెకండ్ లాంగ్వేజ్ తీసుకున్న హిందీ సాంస్క్రిట్, ఉర్దూ భాషలకు అధ్యాపకులను నియమించాలని విద్యార్థుల నుండి వారి తల్లిదండ్రుల నుండి ఒత్తిడిలు వస్తున్నాయి. రానున్న విద్యా సంవత్సరం లోనైనా ఈ భాషలకు ఉపాధ్యాయులను నియమించాలని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నారు. అధ్యాపకుల సంఘాల సైతం ఆయా కళాశాలలో పై భాషల అధ్యాపకులను నియమించేందుకు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రుల అభ్యర్థన చేస్తున్న ఆయా యాజమాన్యాలు తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శించడం తగదని హితవు పలికారు. ఇప్పటికైనా సంబంధిత డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు తక్షణమే స్పందించి సెకండ్ లాంగ్వేజ్ కు అధ్యాపకులను నియమించి విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పడతారని భావిద్దా.

## మృతుని కుటుంబానికి పరామర్శ - బియ్యం వితరణ

**నేనున్న స్వచ్ఛంద సేవ సంస్థ**



మంథని/పెద్దపల్లి ఫిబ్రవరి -19, నేటి శుభోదయ: పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ జూలపల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన నల్లల వెంకటి ఇటీవలే మరణించగా రఘువీర్ సింగ్ సూచన మేరకు నేనున్న స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యులు, నాయకులుగురువారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, నేనున్న స్వచ్ఛంద సేవ సంస్థ ద్వారా 50కేజీల బియ్యం అందజేసి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పెద్దాపూర్ గ్రామ సర్పంచ్ తొగరు శ్రీనివాస్ , ఉప సర్పంచ్ జెకె యాదవ్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పూరెల్ల గంగయ్య గౌడ్, నాయకులు మద్దెల నరేష్, కళ్ళేపల్లి అంజయ్య, కంకణాల వెంకటేష్, రంగు రాజ్ కుమార్, రెడ్డి మల్ల దాసు, నల్లల నరేష్, పల్లె సురేష్ గౌడ్, చెన్నమల్ల రామచంద్రం, కాల్వ లక్ష్మణ్, గుండు సాగర్, నల్లల ప్రభాకర్ తో పాటు మృతుని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## గూడూరు పెద్దగుట్ట తండా బోటి గూడ బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన

### గూడూర్ కి రానున్న షాద్నగర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,



షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి,ఫిబ్రవరి 19: కొత్తూరు మండలంలో గూడూరు నుంచి పెద్దగుట్ట తండా వయా బోటి గూడ వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు నేడు ఉదయం 9 గంటలకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు రానున్నట్లు మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు తెలిపారు. సుమారు రూ. 3 కోట్ల వ్యయంతో గూడూరు పెద్దగుట్ట తండా బోటి గూడ వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అదనంగా కల్వర్టు నిర్మాణానికి రూ. 18 లక్షలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు రూ. 9 లక్షలు మంజూరైనట్లు వివరించారు ఈ పనులు పూర్తయితే గ్రామ ప్రజలకు రాకపోకల సౌకర్యం



మెరుగుపడి వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు పూర్తిగా తొలగిపోతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని కూడా ఎమ్మెల్యే శంకర్ చేతుల మీదుగా నిర్వహించనున్నట్లు తెలిపారు గ్రామ అభివృద్ధి దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ప్రజలు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమానికి సర్పంచులు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,మీడియా ప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు అందరూ తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సర్పంచ్ బోకుల శ్రీరాములు విజ్ఞప్తి చేశారు.

## రైతుల ఎడ్ల బండ్ల ప్రదక్షిణలతో ఆలయ ప్రాంగణం కన్నుల పండుగ

### కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తుతో వేడుకలు విజయవంతం



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండలం పరిధిలోని కాకునూరు గ్రామంలో ఉన్న శ్రీ మహాలింగేశ్వర స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం శకటోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కాకునూరు గ్రామంతో పాటు సుందరాపురం, లేమామిడి, నిర్దవెల్లి, బొదునంపల్లి, తొమ్మిదిరేకుల, కేశంపేట, శ్యామ్‌రావు తండా, తుర్కలపల్లి గ్రామాల రైతులు తమ ఎడ్ల బండ్లను అందంగా అలంకరించి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. భక్తి భావంతో సాగిన ఈ ప్రదక్షిణలు గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. శకటోత్సవాన్ని తిలకించేందుకు మహిళలు, యువత, చిన్నారులు సహా భక్తులు తండోపతండాలుగా చేరుకోవడంతో ఆలయ ప్రాంగణం భక్తి సంద్రంగా మారింది. రంగురంగుల అలంకరణలు, ఎడ్ల బండ్ల సౌందర్యం, వేదమంత్రాల మధ్య జరిగిన ఉత్సవం కన్నుల పండుగగా నిలిచింది. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సీఐ నరహరి, ఎస్ఐ రాజ్‌కుమార్ సిబ్బందితో కలిసి కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహించారు. గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు కలిసి ఉత్సవాన్ని విజయవంతంగా నిర్వహించడంతో గ్రామంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.



## లక్ష్య సాధనకు అంకిత భావంతో కృషి చేయాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 19 నేటి శుభోదయ : తమకు ఇష్టమైన రంగంలో లక్ష్యాన్ని నిర్దేశించుకుని అంకిత భావంతో కృషి చేస్తే తప్పక విజయం సాధించవచ్చని కలెక్టర్ ఇలా త్రిపాఠి విద్యార్థినులను ఉద్బోధించారు. విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, చక్కగా చదువుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. గురువారం ఆర్మూర్ మండలం మునిపల్లిలో గల మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్/డిగ్రీ కళాశాల వార్షికోత్సవానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు.జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..పరీక్షలు సమీపించిన దృష్ట్యా కష్టపడి చదవాలని సూచించారు.తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకూడదని,ఎన్ని అడ్డంకులు, అవరోధాలు ఎదురైనా ఆత్మవిశ్వాసంతో ధైర్యంగా ముందుకుసాగాలని అన్నారు.ప్రతిభను ఎప్పటికప్పుడు మెరుగుపర్చుకుంటే ఉన్నత అవకాశాలు తలుపుతడతాయని అన్నారు.ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడం జరుగుతోందని,ప్రైవేట్,కార్పొరేట్ విద్యార్థులతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పోటీ పడుతున్నారని గుర్తు చేశారు.ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కళాశాలను వీడిన కూడా తోటి విద్యార్థులను,గురువులను ఎన్నటికీ మర్చిపోకూడదని అన్నారు.క్రమశిక్షణ,నైతిక విలువలు పాటిస్తూ ఉన్నత స్థాయిలో రాణించడం ద్వారా అందరికీ స్ఫూర్తిగా నిలవాలని మార్గనిర్దేశం చేశారు.ఇంటర్మీడియట్ అనంతరం ఉన్నత విద్య కోసం మంచి ఆలోచనలతో కోర్సులను ఎంపిక చేసుకోవాలని,లక్ష్యాన్ని ఎంచుకుని ఆ దిశగా ముందుకు సాగాలని తెలిపారు.ఈ సందర్భంగా ఉత్తమ మార్కులు సాధించిన వారికి,వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు కలెక్టర్ బహుమతులు ప్రదానం చేశారు.వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఆర్.సీ.ఓ సత్యనాథ్ రెడ్డి,తహసీల్దార్ కిరణ్మయి,కళాశాల ప్రిన్సిపల్ అనూష,అర్చన,స్వప్న తదితరులు పాల్గొన్నారు.



## అలంపల్లి దర్గాలో ఇఫ్తార్ కార్యక్రమంనిర్వహించిన

### లంకా లక్ష్మీకాంత్ రెడ్డి



నేటి శుభోదయ వికారాబాద్ 19 ఫిబ్రవరి : రంజాన్ పవిత్ర మాసం తొలి రోజును పురస్కరించుకుని వికారాబాద్ పట్టణంలోని అలంపల్లి దర్గాలో 22వ వార్డు కౌన్సిలర్ లంకా లక్ష్మి కాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఉపవాస విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ ఇఫ్తార్ విందులో పార్టీ నాయకులు, ముస్లిం సమాజానికి చెందిన ప్రముఖులు, మసీదు పెద్దలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమానికి హాజరైన అతిథులు రంజాన్ మాసం ఆధ్యాత్మికతను, ఉపవాసాల ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ పరస్పర సోదరభావం, ఐక్యత మరియు సామాజిక సమగ్రతకు ఇఫ్తార్ విందులు ప్రతీకలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. అందరూ కలిసి ఉపవాస విరమణ చేసి ప్రార్థనలు చేయడం ద్వారా మతసామరస్యాన్ని ప్రతిబింబించే వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన నాయకులు లంకా లక్ష్మి కాంత్ రెడ్డిని శాలువాలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆనంద్, సల్మాన్, షేక్ గౌస్ తదితరులు పాల్గొని ఏర్పాట్లలో సహకరించారు. మొత్తం మీద రంజాన్ ఆధ్యాత్మికతను ప్రతిబింబిస్తూ, సామాజిక ఐక్యతను బలోపేతం చేస్తూ ఇఫ్తార్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.



# ఖమ్మం గడ్డపై కాషాయ జెండా ఎగరాలి

### ప్రతి ఇంటా ఒక ఛత్రపతి జన్మించాలి

### మొఘలుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన ధీరుడు శివాజీ

### బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు

### ఖమ్మం ఒకటో పట్టణంలో ఉద్వేగభరితంగా ఛత్రపతి జయంతి ఉత్సవాలు

### మాతృమూర్తి స్ఫూర్తితోనే మహారాజుగా ఛత్రపతి

### ఘనంగా జయంతి వేడుకలు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఛత్రపతి శివాజీ మహారాజు



కనబరిచిన అసమాన శౌర్యం, హిందూ ధర్మ రక్షణ కోసం ఆయన చేసిన అలుపెరగని పోరాటం నేటి యువతకు, ప్రతి హిందువుకూ ఆదర్శప్రాయమని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఉద్ఘాటించారు. రాబోయే రోజుల్లో ఖమ్మం ఖిల్లా పైన కాషాయ జెండా ఎగురవేసేందుకు ప్రతి ఒక్కరూ శివాజీ మహారాజును స్ఫూర్తిగా తీసుకొని సమరశంఖం పూరించాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం ఖమ్మం ఒకటో పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలను అత్యంత ఘనంగా ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. అదేవిధంగా ఖమ్మం గాంధీచౌక్ లో మరాఠీ వాసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శివాజీ జయంతి వేడుకల్లో కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ గతంలో విదేశీ మొఘలాయిలు భరతమాతపై దండెత్తి మన సనాతన సంస్కృతి సంప్రదాయాలను నాశనం చేస్తూ, హిందూ సోదరుల మీద, మహిళల మీద దారుణమైన మారణహోమానికి పాల్పడుతున్న కష్టకాలంలో ఆనాటి మాతృమూర్తి జిజియాబాయి ఒక మహా వీరుడికి జన్మనిచ్చారని ఉద్వేగంగా కొనియాడారు. మొఘలులను ఎదిరించే శక్తి మనకు లేదన్న భర్త మాటలను సైతం కాదని, ఈ గడ్డపై హిందూ రాజ్యాన్ని స్థాపించాలనే అత్యంత బలమైన సంకల్పంతోనే ఆమె శివాజీకి జన్మనిచ్చారని నాయకులు గుర్తుచేశారు. చిన్ననాటి నుంచే శివాజీకి ధర్మాన్ని, పౌరుషాన్ని, యుద్ధ తంత్రాలను నూరిపోసి ఒక అజేయ యోధుడిగా జిజియాబాయి తీర్చిదిద్దారని ప్రశంసించారు. శివాజీ తన జీవితకాలంలో ఏనాడూ శత్రువులను చూసి వెన్నుచూపలేదని, అద్భుతమైన గెరిల్లా యుద్ధ తంత్రంతో బలమైన శత్రు మూకలను మట్టికరిపించి హిందూ సామ్రాజ్యాన్ని కాపాడారని వారు గర్జించారు. మహిళలను మాతృమూర్తులుగా గౌరవించే అత్యున్నత వ్యక్తిత్వం ఛత్రపతి సొంతమని కీర్తించారు. దేశం కోసం, ధర్మం కోసం మనం ఏం చేయగలమనే దానిపై ప్రతి ఒక్కరూ నిత్యం మథనపడాలని ఆకాంక్షించారు. ఒకటో పట్టణ అధ్యక్షుడు గడిల నరేష్ అధ్యక్షత వహించిన ఈ జయంతి వేడుకలలో ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వరరావుతో పాటు పలువురు పార్టీ పెద్దలు, హిందూ దళాల నాయకులు, మహిళా మోర్చా సభ్యులు ఎంతో ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. ఈ ఉత్సవంలో రవీందర్ , మొతుకూరి వెంకటేశ్వరరావు, ప్రభాకర్ రెడ్డి, కొణతం లక్ష్మీనారాయణ, మధు, విజయరామ్ , శ్రీను, రాము, మహేందర్, జనార్దన్, సురేష్, చారి తదితర నాయకులు పాల్గొన్నారు. చివరగా సభ ప్రాంగణం "జై భవానీ, జై శివాజీ" నినాదాలతో మారుమోగింది.

## మంథనిలో మున్సిపల్ పాలక వర్గానికి సన్మాన సభలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సర్వేష్ గౌడ్



మంథని,ఫిబ్రవరి -19 నేటి శుభోదయ: కాంగ్రెస్ పార్టీ లో కష్టపడే కార్యకర్తలకే రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గుర్తింపు ఇస్తున్నారని మంథని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూదరి సర్వేష్ గౌడ్ అన్నారు. మంథని పట్టణం లోని క్యాంప్ కార్యాలయంలో గురువారం నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాసు, వైస్ చైర్మన్ ముసుకుల సయేందర్ రెడ్డి తో పాటు కౌన్సిలర్లకు సర్వేష్ గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్వేష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తగా పనిచేసిన వారికి గుర్తింపు ఉంటుందని, అందుకు నిదర్శనమే గతంలో జరిగిన సర్పంచ్ ఎన్నికలని, ఇప్పుడు జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కార్యకర్తలకు సర్పంచ్ గా కౌన్సిలర్లుగా గుర్తింపునిచ్చి వారిని గెలిపించి, గౌరవం ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, అందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సర్వేష్ గౌడ్ ను అభినందించారు. రాబోయే రోజుల్లో కూడా కాంగ్రెస్ పార్టీలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా చైర్మన్ ముసుకుల సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కన్నూరి రవి, కాంగ్రెస్ నాయకులు తోకల మల్లేష్, కొయ్యల దేవేందర్, కిషన్ జి, శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు పోగుల శంకర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగారావు, ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కొండ్రశంకర్ ఎంఆర్పిఎస్ నాయకులు పాల్గొన్నారు.


## వ్యవసాయంపై దృష్టి సారించాలి

### - కాంగ్రెస్ రాష్ట్ర నేత తుమ్మల యుగంధర్



ఖమ్మం,సుజాత నగర్, నేటి శుభోదయ ::: వ్యవసాయంపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించి రైతే రాజు అనే నానుడిని నిజం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి అని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు, కాంగ్రెస్ రాష్ట్ర నేత డాక్టర్ తుమ్మల యుగంధర్ పేర్కొన్నారు. గురువారం సుజాత్ నగర్ లోని రవి సీడ్స్ వారు నిర్వహించిన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని రవి సీడ్స్ వారి విత్తనాల నాణ్యత, పంటల సాగు ను పరిశీలించి అలాగే గుంటూరు నుండి వచ్చిన రైతులను కలిసి పలు వ్యవసాయ పంటలపై వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అక్కడ సాగు చేసిన మిర్చి , తదితర పంటలను పరిశీలించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కృషి చేస్తుందని తెలిపారు. వ్యవసాయ రంగంలో శాస్త్రవేత్తల సలహాలు, సూచనలను అనుసరించండి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తుమ్మల యుగంధర్ తో పాటు కాంగ్రెస్ ముఖ్య నాయకులు, రవి హైబ్రిడ్ నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామానికి రానున్న ఎమ్మెల్యే



### 4 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 19: షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలంలోని గూడూరు టు వయా పెద్దగుట్ట తండా బోటి గూడ వరకు 3 కోట్లతో బిటి రోడ్డు పనులకు, అలాగే కల్వర్టుకు 18 లక్షలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు 9 లక్షలతో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే శంకర్ అన్న వస్తున్నట్లు మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి సర్పంచులు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మీడియా సోదరులు అందరూ తప్పకుండా హాజరు కావాలని ఆయన కోరారు.

## పాలనతో మంచి పేరు తెచ్చుకోవాలి


### షాద్ నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ అందె మోహన్ కు పెద్దల ఆశీస్సులు

### ఎమ్మెల్యే సమక్షంలో మాజీ దివంగత ఎమ్మెల్సీ రాందేవ్ రెడ్డి కుమారుడు




### రవీందర్ రెడ్డి లక్ష్మారెడ్డిల శుభాకాంక్షలు

షాద్నగర్ నియోజకవర్గం నేడు శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 19 : ప్రజల ఆశీర్వాదంతో చిన్న వయసులో పెద్ద బాధ్యతలు స్వీకరించి పట్టణ ప్రజలకు సేవ చేసుకునే అర్థమైన అవకాశంలో లభించిందని దీనిని బాధ్యతాయుతంగా మలుచుకోవాలని మాజీ దివంగత ఎమ్మెల్సీ రాందేవారెడ్డి కుమారులు రవీందర్ రెడ్డి లక్ష్మారెడ్డిలు సూచించారు. గురువారం ఎమ్మెల్యే స్వగృహంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అందేమోహన్ ను కలుసుకొని ఆశీర్వదించారు. కండువాతో సన్మానించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచన సలహాలతో రాజకీయంగా ఇంకా ఎంతో ఎత్తుకు ఎదగాలని మంచి పేరు తెచ్చుకోవాలని వారు ఆశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తో పాటు పలువురు మోహన్ ను ప్రత్యేకంగా అభినందించారు.



## బాధ్యతలు స్వీకరించిన చైర్ పర్సన్


### చైర్ పర్సన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన సామినేని సుజాత



మధిర టౌన్ ఫిబ్రవరి 19 (నేటి శుభోదయ) మధిర మున్సిపల్ చైర్ పర్సన్ గా సామినేని సుజాత రామనాథం, వైస్ చైర్మన్ గా కోనా ధని కుమార్, పాలకవర్గ సభ్యులు గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నేతలు,మధిర పట్టణ ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ సందర్భంగా కొలువుదీరిన నూతన పాలకవర్గాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శాలువాలతొ సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం పలువురు కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ,ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. మధిర అభివృద్ధికి చైర్ పర్సన్, పాలకవర్గం, అధికారులు సమిష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ప్రజా పాలనకు లభించిన గౌరవమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, తెలుగుదేశం పార్టీ ఖమ్మం జిల్లా కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్,పట్టణ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ గుప్తా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి సూర్యదేవర కోటేశ్వరరావు,నిడమానూరు వంశీకృష్ణ, పారుపల్లి విజయ్,దుంపా వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సన్మానం చేస్తున్న దృశ్యం

### కౌన్సిలర్లకు సన్మానం



మధిర టౌన్ ఫిబ్రవరి 19 (నేటి శుభోదయ) మధిర మున్సిపాలిటీకి నూతనంగా ఎన్నికైన చైర్ పర్సన్ సామినేని సుజాత వైస్ చైర్మన్ కోనా ధని కుమార్ ను గెలుపొందిన కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లకు గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన అభివృద్ధి పనులే మధిర మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, టిడిపి అభ్యర్థులను గెలిపించాయన్నారు. ప్రజల ఆశలను వమ్ము చేయకుండా ప్రతి ఒక్క కౌన్సిలర్ డివిజన్లో సమస్యలను పరిష్కరించి అవసరమైతే మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లి రాజకీయాలకు అతీతంగా డివిజన్లను అభివృద్ధి చేయాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు డివిజన్ కమిటీ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భార్య,కుమారుడు అదృశ్యం వాచ్‌మన్ ఫిర్యాదుతో కేసు నమోదు



(నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 19:): మహేశ్వరం మండల పరిధిలో భార్య,కుమారుడు అదృశ్యమైన ఘటన వెలుగులోకి వచ్చింది.సర్దర్ నగర్ గేట్ సమీపంలోని సెబోస్ ట్రాంక్విల్ ఫామ్‌లో వాచ్‌మన్‌గా పనిచేస్తున్న మొహమ్మద్ షఫీ (27) పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు వివరాల ప్రకారం,ఒక సంవత్సరం క్రితం జీవనోపాధి కోసం మయన్మార్ నుంచి వచ్చిన షఫీ తన భార్య రషీదా ఖాటూన్ (24), రెండేళ్ల కుమారుడు మొహమ్మద్ యాసీన్ అర్ఫత్‌తో కలిసి సర్దర్ నగర్‌లో నివసిస్తూ పనిచేస్తున్నారు.ఈ నెల 17వ తేదీ ఉదయం 11 గంటల సమయంలో రంజాన్ పండుగకు సంబంధించిన సరుకులు కొనుగోలు చేయడానికి షాహీన్ నగర్‌కు వెళ్లిన షఫీ, మధ్యాహ్నం 1.30 గంటలకు గదికి తిరిగి వచ్చాడు.అయితే గదిలో భార్య, కుమారుడు కనిపించలేదు. భార్య మొబైల్ ఫోన్ (నెం. 7013947084) స్విచ్ ఆఫ్‌లో ఉండటంతో అనుమానం కలిగింది.చుట్టుపక్కల ప్రాంతాలు,బంధువుల వద్ద వెతికినా ఎటువంటి సమాచారం లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించాడు.అదృశ్యమైన మహిళ రషీదా ఖాటూన్ ఎత్తు సుమారు 5 అడుగులు, బెంగాలీ భాష మాత్రమే మాట్లాడగలదని తెలిపారు.ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# నేలకొండపల్లి లో ఘనంగా బిఆర్ ఎస్ మండల అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య జన్మదిన వేడుకలు





నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: నేలకొండపల్లి మండల కేంద్రంలో గురువారం బిఆర్ ఎస్ మండల అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత బిఆర్ ఎస్ పార్టీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ దవఖానాలో రోగులకు పండ్లు, బిస్కెట్లు బిఆర్ ఎస్ పార్టీ యూత్ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు బ్రహ్మయ్య సంపూర్ణ ఆయురారోగ్యాలతో భగవంతుని ఆశీస్సులతో సంతోషంగా ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో మండల సెక్రెటరీ ఎన్నబోయిన శ్రీను, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, టౌన్ అధ్యక్షులు గడ్డం లక్ష్మయ్య, టౌన్ సెక్రెటరీ ఎండి వాజీద్, కుంద శ్రీను, సోషల్ మీడియా అధ్యక్షులు మాదాసు ఆదాం, శ్రీకాంత్, కనక ప్రసాద్,శీలం దుర్గ, దాసరి ఉదయ్, ఎస్.కె హుస్సేన్, కే వెంకటేష్, యువత నాయకులు, మండల నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.


# 17వ శతాబ్దపు గొప్ప యోధుడు మరియు పరిపాలనా దక్షుడు ఛత్రపతి శివాజీ

ఎమ్మెల్సి నాగరకుంట నవీన్ రెడ్డి

కొందుర్గులో ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో కబడ్డీ టోర్నమెంట్

కబడ్డీ టోర్నమెంట్ ని ప్రారంభించిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి

క్రీడాకారులకు మొదటి బహుమతి క్రింద 50,000 ఇస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 19: పరాయి పాలన నుండి ప్రజలను విముక్తి చేసి,స్వీయ పరిపాలన అందించాలనే లక్ష్యంతో మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన 17వ శతాబ్దపు గొప్ప యోధుడు మరియు పరిపాలనా దక్షుడు ఛత్రపతి శివాజీ అని ఎమ్మెల్సి నవీన్ రెడ్డి అన్నారు.కొందుర్గు మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం చత్రపతి శివాజీ యూత్ కొందుర్గు వారి ఆధ్వర్యంలో 12వ రాష్ట్రస్థాయి ఓపెన్ టు ఆల్ రూరల్ కబడ్డీ టోర్నమెంట్ 2026ను స్థానిక మండల ప్రజా ప్రతినిధిలతో కలిసి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సి నవీన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీన ప్రాంతాలలో కబడ్డీ క్రీడది ప్రధమ స్థానమని ఈ టోర్నమెంట్ మొదటి బహుమతికి



అవసరమైన ప్రైజ్ మనీ రూపాయలు 50,000 అందిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి రాజేష్ పటేల్,మజి జెడ్పిటిసి తనయుడు రామకృష్ణ,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి,దర్గ రాంచెంద్రయ్య,బాబురావు జగదీశ్ గౌడ్,కొందుర్గు సర్పంచ్ ప్రభాకర్,ఉపసర్పంచ్ చంద్రశేఖర్,ఉమెంతల్ సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్ రెడ్డి,టేకులపల్లి సర్పంచ్ నర్సిమ,రేగడి చిల్కమర్రి సర్పంచ్ శ్వేతాశివ,శివాజీ యూత్ సభ్యులు,వార్డు మెంబెర్స్ వసూరి,నవీన్,లింగం సంజు, శ్రీకాంత్,క్రిష్ణ,జిల్లెడ్ చౌదరిగూడ మండలం సర్పంచ్లు రవీందర్ నాయక్, కన్న జంగయ్య,వార్డు సభ్యులు గాలిగూడెం శేఖర్,ఎదిరా నర్సింలు, పీర్జాపూర్ దశరథం,రమేష్, మాన్యనాయక్ చెన్నయ్య, మల్లేష్,కుమార్ బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం ఏర్పాటు



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ మున్సిపాలిటీ (నేటిశుభోదయ)ఫిబ్రవరి 19.: భీంగల్ పట్టణంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంతోష్ కుమార్ పంచాయతీ కార్యదర్శి మరియు ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇట్టి సమీక్షలో ఈ క్రింది అంశాలపై దిశా నిర్దేశం చేయడమైనది. వ్యవసాయ పనులు తగ్గుముఖం పట్టినందున ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనుల యొక్క వేగం పెంచాలని కనీసం ప్రతి గ్రామంలో 100 మంది కూలీలు పనిచేయలని ఆదేశించినారు. నర్సరీల నిర్వహణ సక్రమంగ నిర్వహించి ప్రజలకు ఉపయోగపడే మొక్కలను పెంచాలని తెలియజేసినారు. ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై సమీక్షించి పనులు వేగవంతం చేయాలని ఆదేశించడం అయినది. ఇంటి పన్ను వసూలు100% పూర్తి చేయలని మరియు ఇతర సిబ్బందిని వాడుకొని ఈ నెల చివరలో 100% అన్ని గ్రామలు పూర్తి కావాలని ఆదేశించడం అయినది. ఈ కార్యక్రమంలో ఏపీవో జీ నర్సయ్య ఎంపీఓ జావిద్ ఆలీ అన్ని గ్రామల పంచాయతీ కార్యదర్శులు మరియు ఉపాధి హామీ సిబ్బంది కారోబార్లు పాల్గొన్నారు

# ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్



సదాశివపేట ఫిబ్రవరి 19 నేటి శుభోదయ ప్రతినిధి : మండలం నగ్సన్‌పల్లి గ్రామంలో నిర్వహించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు,ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ పాల్గొని, ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతరం ఛత్రపతి శివాజీ మహారాజ్ ని ఆదర్శంగా తీసుకుని, ఆయన ఆశయాలు మరియు సిద్ధాంతాల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే గ్రామ ప్రజలందరికీ ఛత్రపతి శివాజీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు, మండల యువత అధ్యక్షులు నరేష్ గౌడ్, వీరేశం, నగేష్, తోగర్‌పల్లి రాజు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



# పెంజర్ల గ్రామ పంచాయతీలో దారుణం..!

గ్రామ పంచాయతీ 10 % భూమి అమ్మకానికి..

పాలకుల ఫిర్యాదుతో వెలుగు చూసిన అక్రమాలు

"సిల్వర్ ప్రైడ్" వెంచర్ లో రూ.1 కోటి విలువైన భూమికి ఎసరు

అక్రమాలు చేసే వారిపై చర్యలు తీసుకోవాలనీ పెంజర్ల గ్రామ ఉపసర్పంచ్ శాంతన్ రెడ్డి డిమాండ్

కదలిన గ్రామపంచాయతీ పాలకవర్గం

రిజిస్ట్రేషన్ ఆపాలి అంటూ తహాసిల్దార్ కు ఫిర్యాదు

లేఅవుట్ మ్యాప్ ఏమార్చి రిజిస్ట్రేషన్ కు సిద్ధం




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 19: షాద్నగర్ నియోజకవర్గం పరిధిలో కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలో ఎన్నో ఏళ్ల క్రితం వెంచర్ చేసి అందులో 10% గ్రామపంచాయతీ స్థలాన్ని ప్రభుత్వానికి కేటాయించగా, సదరు విలువైన భూమిపై కొందరు అక్రమార్కులు కన్ను వేశారు. సందిట్లో సడే మీయగా వెంచర్ ప్లాన్ మార్చి ప్లాటుగా చూపించి దాదాపు 10 గుంటల పైచిలుకు భూమిని ప్లాట్లు చేసి అమ్మేందుకు రంగం సిద్ధం చేశారు. ఈ అక్రమాన్ని గమనించిన కొత్తూరు మండలం పెంజర్ల గ్రామ ఉపసర్పంచ్ మామిడి శాంతన్ రెడ్డి ఆధ్వర్యంలో పదిమంది గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పెద్ద ఎత్తున మండల తహసిల్దార్ రవీందర్ రెడ్డికి గురువారం ఫిర్యాదు చేశారు. గ్రామపంచాయతీకి సంబంధించిన స్థలాన్ని తప్పుదారి పట్టించి అమ్ముకోవాలని చూస్తున్నారని దీనికి రిజిస్ట్రేషన్ కూడా సిద్ధమైందన్న సమాచారం తమ వద్ద పక్కాగా ఉండడంతో దీనిని అడ్డుకోవాలని గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ శాంతన్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు గ్రామ సభ్యులు ఫిర్యాదు చేశారు. గ్రామపంచాయతీ పాలకవర్గం రంగంలోకి దిగడంతో సెక్రటరీ గౌస్ సదరు వెంచర్ భూమిలో ప్లాటుగా మార్చిన వైనంపై పరిశీలించి పాలకవర్గం ఒత్తిడితో అక్కడ ప్రత్యేక సూచిక బోర్డును గ్రామపంచాయతీ స్థలంగా పాతించారు.

**ఇది చాలా దారుణం..**

సుమారు 12 గంటల గ్రామపంచాయతీ 10% స్థలం దాని విలువ కోటి రూపాయల పై మాట అని కొందరు ఇందులో కుట్ర చేసి సదరు భూమిని ఇతరులకు రిజిస్ట్రేషన్ చేసే విక్రయించేందుకు ఓ మాఫియా ప్రయత్నిస్తుందని గ్రామ ఉపసర్పంచ్ శాంతన్ రెడ్డి మీడియాకు ఫిర్యాదు చేశారు. తనతో పాటు గ్రామపంచాయతీ వార్డు సభ్యులు మామిడి భారతమ్మ, కాటం రమాదేవి, డి మహబూబ్ జి, కే వసంత చారి, రాముసంట్ల రాములు, షేక్ హార్బల్, మంద మాధవి, ఏ మాధవి, శారద, గ్రామ కార్యదర్శి గౌస్, గ్రామ పెద్దలు మంద శీను, కావలి శేఖర్, వన్ని జంగయ్య, షమియోద్దీన్ తదితరులు కలిసి తహసిల్దార్ రవీందర్ రెడ్డి కి లికిత పూర్వక ఫిర్యాదు చేసినట్లు ఉపసర్పంచ్ శాంతన్ రెడ్డి తెలిపారు.

**లేఔట్ ప్లాన్ చేంజ్..**

సిల్వర్ ప్రైడ్ వెంచర్ లో పాత గ్రామపంచాయతీ రికార్డు ప్రకారం ఉన్న 10% భూమికి సంబంధించిన లేఔట్ పాత ప్లాన్ లో గ్రామపంచాయతీ స్థలంగా చూపించారని ఆ తర్వాత సృష్టించిన మరో




లేఔట్ కాపీలో కొత్తగా ప్లాట్లను చూపించి వాటిని విక్రయించేందుకు ల్యాండ్ మాఫియా స్కెచ్ వేసినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే పక్క సమాచారాన్ని సేకరించిన గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ శాంతన్ రెడ్డి ఆధ్వర్యంలో పదిమంది వార్డు సభ్యులు మెజార్టీ పాలకవర్గం ఇప్పుడు ఫిర్యాదుకు సిద్ధమైంది. సంబంధిత స్థలంలో సూచిక బోర్డులు పాతించారు. దీనిపై మరింత పక్క సమాచారంతో ఎవరు చేశారు? ఎందుకు చేశారు? త్వరలోనే మీ ముందుకు..

# పీఎం శ్రీ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

కేంద్ర బయో టెక్నాలజీ శాఖ జాయింట్ సెక్రటరీ ఏక్తా విష్ణోయి

ఎఫ్రీ చైల్డ్ రీడ్స్, ఎఫ్ఆర్ఎస్ అమలు పట్ల అధికారులకు ప్రత్యేక అభినందనలు

పీఏం శ్రీ పాఠశాలలపై జిల్లా కలెక్టర్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించిన కేంద్ర జాయింట్ సెక్రటరీ





ఖమ్మం, నేటి శుభోదయ ::: మన పిల్లలను ఎటువంటి పాఠశాలలకు పంపాలనుకుంటామో ఆ స్థాయిలో పీఎం శ్రీ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చి దిద్దాలని కేంద్ర బయో టెక్నాలజీ శాఖ జాయింట్ సెక్రటరీ ఏక్తా విష్ణోయి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం కేంద్ర బయో టెక్నాలజీ శాఖ జాయింట్ సెక్రటరీ, పీఎం శ్రీ పాఠశాలలపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి విద్యాశాఖ అధికారులతో సమీక్షించారు. కేంద్ర బయో టెక్నాలజీ శాఖ జాయింట్ సెక్రటరీ ఏక్తా విష్ణోయి మాట్లాడుతూ తల్లిదండ్రులు సంతోషంగా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలనే ఉద్దేశ్యంతో పిఎం శ్రీ పాఠశాలల కాన్సెప్ట్ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. పిల్లల తల్లిదండ్రులకు గర్వకారణంగా ఉండే



విధంగా పీఎం శ్రీ పాఠశాలలను ఆదర్శ వంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. పిల్లలలో పఠన సామర్థ్యాలు పెంచేందుకు ఖమ్మం జిల్లాలో చేపట్టిన ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అద్భుతంగా ఉందని, ఎఫ్.ఆర్.ఎస్. అమలులో కూడా మంచి పని తీరు చూపించారని అధికారులను జాయింట్ సెక్రటరీ అభినందించారు. మన పిల్లలను కూడా పీఎం శ్రీ పాఠశాలలకు పంపే విధంగా ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని అన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన పీఎం శ్రీ పాఠశాలలో 2 పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిందని, దీని పట్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జాయింట్ సెక్రటరీ సూచించారు. ప్రైవేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ప్రభుత్వం పీఎం శ్రీ పాఠశాల కాన్సెప్ట్ తీసుకొని వచ్చిందని, ఈ అంశాన్ని అధికారులు దృష్టిలో పెట్టుకోవాలని అన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన 28 పీఎం శ్రీ పాఠశాలలను ప్రైవేట్ కంటే మెరుగ్గా అభివృద్ధి చేస్తూ ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని, పీఎం శ్రీ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గడం అనే సమస్య దేశ వ్యాప్తంగా ఉందని, దీనికి ఒక పరిష్కారం కనిపెట్టాలని, పీఎం శ్రీ పాఠశాలల అభివృద్ధి, నిర్వహణ పట్ల జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఉండాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పీఎం శ్రీ క్రింద ఖమ్మం జిల్లా పరిధిలో 28 పాఠశాలలను ఎంపిక చేసి అక్కడ విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించడంతో మెరుగైన ఫలితాలు సాధనకు పటిష్ట కార్యాచరణ అమలు చేస్తున్నా మన్నారు. పీఎం శ్రీ పాఠశాలలో గర్ల్ చైల్డ్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టామని, తల్లిదండ్రుల ఫీడ్ బ్యాక్ స్వీకరిస్తూ ఎప్పటికప్పుడు ఇంప్రూవ్ చేసు కుంటున్నామని అన్నారు. పీఎం శ్రీ నిధులతో పిల్లలను ఇండస్ట్రియల్ టూర్ తీసుకొని వెళ్లడం ద్వారా క్షేత్ర స్థాయి పరిస్థితులను గమనించి పిల్లలు వేగంగా పరిజ్ఞానం పెంచుకుంటున్నారని కలెక్టర్ అన్నారు. పీఎం శ్రీ క్రింద జిల్లాకు కేటాయించిన కోటి 15 లక్షల నిధులలో ఇప్పటి వరకు కోటి 7 లక్షలు ఖర్చు చేయడం జరిగిందని అన్నారు. పీఎం శ్రీ పాఠశాలల హెడ్ మాస్టర్ తమకు కేటాయించిన బడ్జెట్ ను పూర్తి స్థాయిలో వినియోగించి ఎప్పటికప్పుడు యూ.సి. సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. బడి బాట కార్యక్రమం ఆధారంగా దాదాపు 3 వేల మంది విద్యార్థుల సంఖ్య పెరిగిందని, పీఎం శ్రీ పాఠశాలలో స్మాట్, గైడ్ వ్యవస్థ ఏర్పాటు చేశామని, ప్రతి పాఠశాలకు క్రీడా సామాగ్రి అందించి స్పోర్ట్స్ మీట్ నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. ఏక్ భారత్ శ్రేష్ట భారత్ కార్యక్రమం అమలు ద్వారా పిల్లలకు వివిధ సంస్కృతి అవగాహన కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో ఆడపిల్లలకు ప్రత్యేకంగా గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్స్ ఏర్పాటు చేసి గుడ్ టచ్, బ్యాడ్ టచ్, లీడర్షిప్, ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ప్రతి పీఎం శ్రీ పాఠశాలలో టీచర్స్ పోస్ట్ ఖాళీ ఉండకుండా భర్తీ చేశామని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు చర్యలు చేపట్టామని, పిల్లలు, ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు సైతం ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా నమోదు చేస్తున్నా మని అన్నారు. పీఎం శ్రీ పాఠశాలలో గత ఏడాది జరిగిన 10వ తరగతి పరీక్ష ఫలితాలలో 95 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని అన్నారు. రాబోయే నెల రోజుల వ్యవధిలో జరిగే 10వ తరగతి పరీక్షలో 100 శాతం ఫలితాలు రాబట్టేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రాథమిక విద్యార్థులకు తప్పనిసరిగా రీడింగ్ స్కిల్స్ అందాలనే లక్ష్యంతో ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం ప్రత్యేకంగా చేపట్టామని అన్నారు. ప్రతిరోజు ఒక గంట సమయం ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం ద్వారా ఫోనెటిక్ తో పిల్లలకు కాంప్రెహెన్షన్ స్కిల్స్ పెంచేందుకు చర్యలు చేపట్టామని, దీని కోసం ప్రత్యేకంగా స్టడీ మెటీరియల్ తయారు చేసినట్లు తెలిపారు.



ఈ కార్యక్రమం ద్వారా క్రమ క్రమంగా పిల్లల పఠన సామర్థ్యాలు మెరుగవుతున్నాయని అన్నారు. పాఠశాలలో నెలకు ఒక శనివారం బ్యాగ్ లెస్ డే నిర్వహిస్తూ ఆ రోజు వివిధ సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలతో పిల్లల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. పిల్లలు టూరిస్ట్ స్థలాలు, పరిశ్రమల టూర్ రెగ్యులర్ గా విజిట్ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని, పిల్లలకు యోగా, వ్యాయామంపై అవసరమైన శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రాథమిక దశ నుంచే పిల్లలు ప్రభుత్వ పాఠశాలల వైపు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రైవేట్ కు ధీటుగా పీఎం శ్రీ పాఠశాలలో కూడా ఏఐ లెర్నింగ్ పై శిక్షణ అందించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కడ కూడా ఉపాధ్యాయుల కొరత లేదని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ రంగంలో పూర్వ ప్రాథమిక విద్య లేకపోవడం వల్ల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను కొంత తక్కువగా నమోదు అయ్యేదని, ప్రస్తుత సంవత్సరం నుంచి జిల్లాలో 28 పూర్వ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేశామని అన్నారు. ఈ సమావేశంలో విద్యా శాఖ ఆర్జేడీ సత్యనారాయణ రెడ్డి, డిఈఓ చైతన్య జైనీ,విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, సీఎంఓ ప్రవీణ్, మండల విద్యాశాఖ అధికారులు, పిఎంశ్రీ పాఠశాలల ప్రిన్సిపాల్, హెడ్ మాస్టర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

## అంది లక్ష్మణ్ రావు



రాజేంద్రనగర్,ఫిబ్రవరి19(నేటి శుభోదయ): ఛత్రపతి బిరుదాంకితుడు, హిందూ హృదయ సామ్రాట్ శివాజీ మహరాజ్ మాత జిజియా బాయి షాహాజీ భోంస్లే పుణ్య దంపతులకు19 ఫిబ్రవరి 1630 సంవత్సరమున శివనేరి దుర్గంలో జన్మించినాడు.ఆయన పుట్టిన రోజు సందర్భంగా గురువారం షేక్ పేట్ ప్రధాన రహదారి కూడలి శివాజీ చౌక్ వద్ద శివాజీ విగ్రహమునకు నివాళులు అర్పించిన అందె లక్ష్మణ్ రావు,సిరుమల్లె రాజశేఖర్,చేరిపల్లి యాదగిరి,రాజు కటకం,మైసరి జ్ఞానేశ్వర్,బంగారు బాబు కూసం,సంబూరు పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరిలోనే సెగలు పుట్టిస్తున్న ఎండలు

## పలుచోట్ల 35 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు



హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్రంలో భానుడు అప్పుడే తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఫిబ్రవరి మూడో వారానికే ఎండలు మండుతుండటంతో జనం బెంబేలెత్తుతున్నారు. పలు జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రతలు 35 డిగ్రీలు దాటేశాయని, శుక్రవారం నుంచి ఎండ తీవ్రత మరింత పెరగనున్నట్లు వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ముఖ్యంగా నిజామాబా ద్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జగిత్యాల, ఖమ్మం, జయశంకర్ భూపాలపల్లి, మంచిర్యాల, ఆదిలాబాద్ జిల్లాల్లో ఎండల ప్రభావం ఎక్కువగా ఉం టుందని, ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ యెల్లో అలెర్ట్ జారీ చేసింది.

# ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలి

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఎస్సీ స్టడీ సర్కిల్ లో 5 నెలల ఉచిత శిక్షణ కొరకు అప్లై చేసుకోవడానికి చివరి తేదీ 22 గా నిర్ణయించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఎస్సీ స్టడీ సర్కిల్ లో నిరుద్యోగులకు 5 నెలల ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకునే గడువు ఈనెల 22.02.2026 తో ముగియనుందని డైరెక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. డిగ్రీ అర్హత కలిగిన అభ్యర్థులు ట్రైజ్:ంర్బఎఎఅఆతీ-ఎశ్రీవ.ఆశీ.అఅ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వచ్చే నెల 1న ఖమ్మం లోని ఎస్ ఆర్ అండ్ బి జీ ఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశ పరీక్ష ఉంటుందని, వివరాలకు 9866726277 సంప్రదించగలరు అని తెలిపారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

## ఎన్.శంకర్, మండల విద్యాధికారి,



సదాశివపేట ఫిబ్రవరి 19 నేటి శుభోదయ ప్రతినిధి : మండలంలోని మద్దికుంట లో గల ప్రాథమికోన్నత ఇంగ్లీష్ మీడియం మరియు ఉర్దూ మీడియం పాఠశాలలు, పెద్దాపూర్ ప్రాథమిక పాఠశాల లను సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ప్రాథమిక పాఠశాల పెద్దాపూర్ లో వివిధ తరగతులను పరిశీలించడం జరిగిందని, విద్యార్థులకు అవసరమైనన్ని శౌచాలయాలు (టాయిలెట్లు) లేవని,దాతలు ఎవరైనా సాయం చేసేందుకు ముందుకువస్తే, వారి సహకారంతో తీసుకోవాలని హెచ్.ఎం గోపినాయక్ కు సూచించడం జరిగిందని తెలిపారు,మద్దికుంట ఉర్దూ మీడియం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడం జరిగిందని తెలిపారు, అనంతర మద్దికుంట ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో వివిధ తరగతుల విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవంలో భాగంగా డిఈఓ అయాన్, ఎంఈవో నవ్యశ్రీ, హెచ్.ఎం మణికంఠ,విద్యార్థులు బోధన సిబ్బందిగా వచ్చి ఘనంగా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు,తాను మాట్లాడుతూ విద్యార్థులు బాగా కష్టపడి చదివి ఉన్నత స్థానంలో ఉంటే టీచర్ అంతకన్నా గొప్ప గౌరవం లేదని,అందుకు తగ్గట్టుగా విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానంలో ఉండాలని తెలిపారు.ఈ రోజు బోధనలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వినయకుమార్, ప్రధానోపాధ్యాయులు సురేష్, జాకీర్ హుస్సేన్,టీచర్స్, సీఆర్పీలు రాజేశ్వర్, నాగరత్నం మరియు విద్యార్థులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

# అక్రమ కేసులకు భయపడేది లేదు

## ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు దేవి రవీందర్



గజ్వేల్ నియోజకవర్గం 19 ఫిబ్రవరి 2026 : నేటి శుభోదయ: బిఆర్ఎస్ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని, అలాగే అక్రమ అరెస్టులకు భయపడేది లేదని ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర కార్యనిర్వాహణ మాజీ అధ్యక్షులు దేవి రవీందర్ అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో ఎన్నో అక్రమ కేసులు ఎదుర్కొని తెలంగాణ రాష్ట్ర సాధనలో ముందున్న వాళ్ళం మేమని, మీరు ఎన్ని అక్రమ కేసులు పెట్టిన భయపడే వాళ్ళం కాదని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఓడిపోతామని భయంతోనే ముంపు గ్రామాల్లోకి హరీష్ రావు వచ్చి ప్రచారం చేస్తే బండారం బయటపడి ప్రజలు ఓట్లు వేయరని తెలుసుకొని, పర్మిషన్ తీసుకొని ముంపు గ్రామాల్లో ప్రచారం నిర్వహించడానికి వస్తే బిఆర్ఎస్ నాయకులపై దాడులకు దిగి, తిరిగి బిఆర్ఎస్ నాయకులపై కేసులు చేయడం సరికాదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇచ్చిన హామీలను పక్కకు పెట్టి, అధికారాన్ని అడ్డం పెట్టుకొని మాపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడమని, ప్రజల కోసం ప్రజా సమస్యల కోసం పోరాడుతూనే ఉంటామన్నారు. అరాచకాలు మాని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అరాచకాలు సృష్టిస్తూ అక్రమ కేసులు పెడుతూ ఆనందపడుతున్నారు, తప్ప ప్రజలకు చేసేది ఏమీ లేదని మండి పడ్డారు. ఇకపై టిఆర్ఎస్ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కిరణ్ కుమార్ చారి, బచ్చలి మహిపాల్, నర్సింహారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు నగేష్, శివకుమార్, భాస్కర్, రామ్ రెడ్డి, పెంటారెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ మహరాజ్ శోభ యాత్ర



రాజేంద్రనగర్,ఫిబ్రవరి19 (నేటి శుభోదయ):హిందూ హృదయ సామ్రాట్,హైందవ స్వరాజ్య స్ఫూర్తి దాయకుడు,మాతా భవాని భక్తుడు,మొగల్ సామ్రాజ్య పతనానికి కారకుడు,ఛత్రపతి బిరుదాంకితుడు శివాజీ మహరాజ్1630 సంవత్సరము ఫిబ్రవరి 19 న మాత జిజియా బాయి షాహాజీ భోంస్లే పుణ్య దంపతులకు శివనేరి దుర్గంలో జన్మించినాడు. 16 ఏళ్ల చిరు ప్రాయంలోనే తోర్నా కోటను,రాజ్గఢ్,కొండన,పురందర్ కోటలను స్వాధీన పరచుకునడమే కాకుండా గెరిల్లా యుద్ధ విద్యతో ఆదిల్షా,మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు లనుముప్పు తిప్పలు పెట్టిన యోధాను యోధుడు,రాయఘడ్ కోటలో స్వతంత్ర మరాఠా సామ్రాజ్యాన్ని 1674 జూన్ 6 న స్థాపించడం ద్వారా ఛత్రపతి మహరాజ్ గా పట్టాభిషేకం జరిగినది.శివాజీ మహరాజ్ జన్మదిన సందర్భంగా గురువారం మణికొండ,నెక్నంపూర్, పుప్పాలగూడ పరిసర ప్రాంతాలలో నివసించే హిందూ బంధువులు,యువకులు ల్యాంకో హిల్స్ హనుమాన్ ఆలయం నుండి పెద్ద సంఖ్యలో బైక్ ర్యాలీగా బయలు దేరి జై భవాని వీర శివాజీ,భారత్ మాతా కీ జై,జై జై మాతా భారత్ మాతా,జై జై గీతా భగవత్ గీతా నినాదాలతో మర్రిచెట్టు,మణికొండ ఊరు,పైపు లైన్ రోడ్డు,శివాజీ నగర్,హుడా కాలనీ,భాగ్యలక్ష్మి కాలనీ,ఉస్మానియా యూనివర్సిటీ కాలనీ,రాయదుర్గం లక్ష్మణ్ బాగ్ మండపం వరకు కొనసాగి బౌద్ధిక సమావేశంలో పాల్గొనడం జరిగినదనీ నిర్వాహకులు తెలిపారు.



# ధైర్యం,సాహసం,స్వాభిమానానికి ప్రతీక అయిన మహావీరుడు

## ఛత్రపతి శివాజీ మహారాజ్ కు ఘన నివాళులు:ఎస్ వెంకటేష్



రాజేంద్రనగర్,ఫిబ్రవరి19(నేటి శుభోదయ): రాజేంద్ర నగర్ నియోజకవర్గము పరిధి ఉమ్మడి మైలార్ దేవ్ పల్లి డివిజన్ మైలార్ దేవ్ పల్లి, బృందావన్ కాలనీలలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా పలు శివాజీ విగ్రహాలను సందర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ తో పాటు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. వెంకటేష్ తో పాటు బీఆర్ఎస్ నాయకులని శివాజీ అసోసియేషన్ కాలనీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.జై భవాని..జై శివాజీ!అనే నినాదంతో కాలనీలు మారు మ్రోగిపోయినాయి.ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ..హిందూ ధర్మాన్ని,దేశ గౌరవాన్ని కాపాడేందుకు ఆయన చూపిన పరాక్రమం యుగయుగాల పాటు ప్రేరణగా నిలుస్తుంది అని కొనియాడుతూ,శత్రువులపై సాహసోపేతంగా పోరాడుతూ,ప్రజల సంక్షేమాన్ని రాజధర్మంగా భావించిన ఆదర్శ పాలకుడ చత్రపతి శివాజీ మహారాజ్ అని తెలిపారు.రాజ్య పరిపాలనలో న్యాయం,సమానత్వం,మహిళల గౌరవం,సైనిక శక్తి ఈసూత్రాలతో ఆయన నిర్మించిన స్వరాజ్యం భారత చరిత్రలో సువర్ణ అధ్యాయం అని వెంకటేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ బిఆర్ఎస్ నాయకులు రాము యాదవ్, ఆక్యం రఘు యాదవ్,రాజేష్ యాదవ్,కొంపల్లి జగదీష్,గుమ్మడి కుమార్,బాల్ రాజ్ యాదవ్,జి రాజు ఈర్లపల్లి, ప్రవీణ్,నరేష్ యాదవ్,కృష్ణ ముదిరాజ్,యెగె మహేష్,కురుమ వెంకటరమణ కురుమ అశోక్ కుమార్,కురుమ కృష్ణ ముదిరాజ్,శేఖర్ ముందు చారి హంగాద్ లోకేష్,శివాజీ మహారాజ్ అసోసియేషన్ కార్యనిర్వహణ సభ్యులు దయానంద్,సతీష్,జయరాం, గణేష్,కేశవ్,గుణవంత్రావ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,శివాజీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# నేడు బాధ్యతలు స్వీకరించనున్న నగర మేయర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 19 నేటి శుభోదయ : నిజామాబాద్ నగర మేయర్ గా ఇటీవల ఎన్నికైన కూరగాయల ఉమారాణి ఈ నెల 20న (శుక్రవారం) ఉదయం 11.30 గంటలకు పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారని నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తెలిపారు.నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు విచ్చేయాలని కమిషనర్ కోరారు.

# చత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకలు

## - కొండకళ నరేందర్ రెడ్డి.



రాజేంద్రనగర్,ఫిబ్రవరి19(నేటి శుభోదయ):మణికొండ డివిజన్లోని మణికొండ క్వార్టర్స్ వద్ద హిందూ హృదయ సామ్రాట్ హైందవి స్వరాజ స్ఫూర్తిదాయకుడు వీర భవాని భక్తుడు గేరెల్లా యుద్ధ నిపుణుడు మొఘల్ సామ్రాజ్య పతనానికి కారకుడు చత్రపతి బిర్దానికితుడు శ్రీ శివాజీ మహారాజ్ జయంతి నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమాన్ని బి శివకుమార్, శ్రీనివాస్,శేఖర్,చిన్న,కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకళ్ళ నరేందర్ రెడ్డి నివాళి అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బి రవి కాంత్ రెడ్డి,మాజీ కోఆప్షన్ మెంబర్ జె.సిద్ధప్ప,రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ నెంబర్ చిలుకూరి బీరప్ప,మణికొండ మున్సిపాలిటీ జనరల్ సెక్రెటరీ జి వినోద్,కే శివరామిరెడ్డి,ఉపాధ్యక్షులు వెంకటాచారి,వైస్ప్రెసిడెంట్ మధు వర్స్,బి శివ కుమార్,ఎం గణేష్,రమేష్,భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బృందావన్ కాలనీలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు :తోకల శ్రీనివాస్ రెడ్డి





రాజేంద్రనగర్,ఫిబ్రవరి19(నేటి శుభోదయ):రాజేంద్ర నగర్ నియోజక వర్గ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీలో ఛత్రపతి శివాజీ మహారాజ్ యూత్ కమిటీ సభ్యులు నిర్వహించిన హిందూ ధర్మమని ప్రపంచ దేశాలకు చాటిన మహనీయుడు ఛత్రపత్ శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.హిందూ ధర్మమని ప్రపంచ దేశాలకు చాటిన మహనీయుడు ఛత్రపత్ శివాజీ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకొని అడుగు జాడల్లో ఆయన ఆశయ సాధనకు హిందూ బంధువులు అందరూ కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ పాండు యాదవ్, రావుల భాస్కర్,దయానంద్, సతీష్,నర్సిరెడ్డి,శంకర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,సూర్యకాంత్,విజయ్, కిషన్,జయరాం,మల్లికార్జున్ గున్వంత్ రావు,జైరాం యాదగిరి,కిషన్ మాస్టర్, అంగద్ భాయ్,యువకులు స్థానికులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తొగరు రమేష్ కుటుంబానికి పరామర్శ ఆర్థిక సాయం



ఖమ్మం, నేటి శుభోదయ ::: మృదు స్వభావి, అందరితో కలివిడి గా ఉండే స్నేహశీలి తొగరు రమేష్ అకాల మరణ వార్త తెలుసుకుని వారి వారి కుటుంబానికి రూ 5000 వేల ఆర్థిక సాయాన్ని ఖమ్మం నగర కాంగ్రెస్ నాయకులు అల్లే సాయికిరణ్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో48 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోజడ్ల సత్యనారాయణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తగరుభాస్కర్, సిటీ కాంగ్రెస్ నాయకులు అల్లే సాయికిరణ్, జహీర్, బుడిగం వెంకన్న, సారంగపాణి, రామకృష్ణ, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు సంతాపం , ప్రగాఢ సానుభూతి తెలియ చేశారు.

# డికంపల్లిలో ఛత్రపతి శివాజీ 396వ జయంతి వేడుకలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 19 నేటి శుభోదయ : ఆలూరు మండలంలోని డికంపల్లి గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 396 వ జయంతి సందర్భంగా గ్రామ సర్పంచ్ మచ్చర్ల చిన్నయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడంతో పాటు ఆయన వీరత్వం,పరాక్రమం,దేశభక్తి గురించి ప్రసంగించారు.శివాజీ మహారాజ్ ఆదర్శాలను గుర్తు చేసుకున్నారు.సమాజంలో ధైర్యం,న్యాయం,స్వాభిమానం వంటి విలువలను ఆయన జీవితం ద్వారా అందరూ ఆచరించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డు మెంబర్లు,యువజన సంఘాల నాయకులు,కలగడ్డ ప్రశాంత్,పడమటి ప్రవీణ్,కలగడ్డ పోశెట్టి,శాల శంకర్,కలగడ్డ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# "అలర్ట్" -తెలంగాణలో స్కూల్స్ సమయం మార్పు, సమ్మర్ హాలీడేస్ ప్రకటన



హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణలో ఎండలు పెరుగుతున్న దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మార్చి 16 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఒంటిపూట బడులను ప్రారంభిస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే వేసవి సెలవుల షెడ్యూల్ను కూడా ప్రకటించింది. మార్చి 16 నుంచి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఉదయం 8:00 నుండి మధ్యాహ్నం 12:30 వరకు మాత్రమే పనిచేస్తాయి. 10వ తరగతి పరీక్షా కేంద్రాలుగా ఉన్న పాఠశాలల్లో మాత్రం తరగతులు మధ్యాహ్నం 1:00 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు జరుగుతాయి. ఏప్రిల్ 24 నుండి రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలలకు వేసవి సెలవులు ప్రారంభమవుతాయి. జూన్ 12న తిరిగి పాఠశాలలు పునఃప్రారంభం అవుతాయి.

### ఉర్దూ మీడియం పాఠశాలలకు ప్రత్యేక రాయితీ


పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని, ఉర్దూ మీడియం స్కూల్స్ సమయాల్లో మార్పులు చేశారు. ఈ పాఠశాలలు ఉదయం 8:00 నుండి మధ్యాహ్నం 1:30 వరకు పనిచేస్తాయి. సిలబస్ పూర్తి చేసేందుకు అవసరమైతే వారానికి ఒకసారి అదనపు తరగతులు నిర్వహించుకోవచ్చని అధికారులు తెలిపారు. ఎండ తీవ్రత వల్ల విద్యార్థులు వడదెబ్బకు గురికాకుండా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. తల్లిదండ్రులు తమ ప్రయాణ ప్రణాళికలను ఈ షెడ్యూల్ ప్రకారం ప్లాన్ చేసుకోవచ్చని సూచించింది.

# అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ;ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన.



రాజేంద్ర నగర్,ఫిబ్రవరి19 (నేటి శుభోదయ): అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని రాజేంద్రనగర్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలన్నదే తన సంకల్పమని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోని మధుబన్ కాలనీ,దుర్గా నగర్,లక్ష్మి గూడ కాలనీలలో 2.13 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు స్థానిక నాయకులు,అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ప్రతీ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని సంక్షేమం,అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని,పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని,నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని,అన్నివేళలో ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో అత్తాపూర్ డిసి,ఈఈ కాలనీ వాసులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# కోనేరు చిన్ని ఆధ్వర్యంలో ఘనంగా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పుట్టినరోజు వేడుకలు



ఖమ్మం, కొత్తగూడెం, నేటి శుభోదయ ::: రామ్ సహాయం రఘురామ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కొత్తగూడెం పట్టణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కోనేరు సత్యనారాయణ (చిన్ని), డాక్టర్ శంకర్ నాయక్ పాల్గొని ఎంపీకి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై ఎంపీకి పుష్పగుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఆయన చేస్తున్న సేవలను కొనియాడుతూ భవిష్యత్తులో మరింత ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు. ఎంపీ ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షు పొందాలని, జిల్లాకు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకురావాలని పలువురు నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ప్రముఖులు, అభిమానులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో

## - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.



రాజేంద్రనగర్,ఫిబ్రవరి19(నేటి శుభోదయ): శివాజీ జయంతి సందర్భంగా ఆయన రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్దేవరపల్లి డివిజన్ వద్ద గల శివాజీ విగ్రహానికి,బృందావన్ కాలనీ వద్ద శివాజీ విగ్రహానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..బానిసత్వంలో ఉన్న ప్రజల్లో ఆత్మగౌరవాన్ని నింపి,మన రాజ్యం' అనే భావనను కలిగించారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించారు.శత్రువుల ఇంటి మహిళలను కూడా తల్లులుగా గౌరవించిన గొప్ప సంస్కారం ఆయనది.నేటి సమాజానికి ఈ క్రమశిక్షణ ఎంతో అవసరం.ఎంత పెద్ద కష్టమైనా,ఎంత శక్తివంతమైన శత్రువైనా..యుక్తితో,ధైర్యంతో ఎదుర్కోవచ్చని ఆయన నిరూపించారు.శివాజీ మహారాజ్ కేవలం ఒక ప్రాంతానికో,ఒక వర్గానికో పరిమితం కాదు..ఆయన యావత్ భారత దేశానికి గర్వకారణం.ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, కులమతాలకు అతీతంగా సమాజ అభివృద్ధి కోసం మనమందరం కృషి చేద్దామని ఆయన పిలుపునిచ్చారు.




# కుమ్మరిగూడ లో ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి

## బీజేవైఎం నాయకుడు అల్లం శివకుమార్ యాదవ్

### ఉచిత రక్త శిబిరం , కంటి పరీక్షలు , జనరల్ హెల్త్ చెకప్, అన్నదాన కార్యక్రమం



నేటి శుభోదయ సికింద్రాబాద్ జిల్లా ప్రతినిధి సాయి ; చత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకుని కుమ్మరిగూడ లో బీజేవైఎం నాయకుడు అల్లం శివ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జై భవాని జై శివాజీ నినాదాలతో హోరెత్తించి ఆయన హైందవ ధర్మం కోసం పోరాడినతీరు గొప్పదని అన్నారు. చత్రపతి శివాజీ మరాఠా సామ్రాజ్యానికి అధినేతగా పోరాడిన తీరు స్ఫూర్తిదాయకమని అన్నారు. దేశ యువత శివాజీని స్ఫూర్తిగా తీసుకొని దేశం కోసం ధర్మం కోసం ముందుకు సాగాలని అన్నారు.అనంతరం మెడికల్ క్యాంప్, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎన్ శంకర్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర జనసేన ఇంచార్జ్ మరియు బిజెపి మహంకాళి జిల్లా అధ్యక్షుడు భరత్ గౌడ్ మరియు బీజేవైఎం అధ్యక్షుడు మాధురి శివాజీ మరియు బిజెపి బిజెవైఎం కాకుండా రాజకీయ పార్టీకి అతీతంగా అన్ని నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు సామాన్య ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## జిల్లాలోని కళాశాలలు, పాఠశాలల్లో విద్యార్థులకు పోక్సో అత్యాచార చట్టాల పట్ల అవగాహన కల్పించాలి




ఖమ్మం, కొత్తగూడెం, నేటి శుభోదయ ::: జిల్లా ఎస్పీ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో గురువారం ఎస్పీ రోహిత్ రాజు భరోసా సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న అధికారులు తమ సూచనలు,అభిప్రాయాలను వెల్లడించారు. ముఖ్యంగా పోక్సో కేసుల దర్యాప్తు,విచారణలో శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడమే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యమని ఎస్పీ తెలిపారు.బాధితులకు సమగ్ర సహాయ సేవలు అందించడం,వైద్య పరీక్షలను వేగవంతం చేయడం,మొత్తం ప్రక్రియను బాలలకు అనుకూలంగా నిర్వహించడం వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఇటీవలి కాలంలో ప్రేమ పేరుతో ఇంటి నుండి వెళ్లిపోతున్న ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో పోక్సో, అత్యాచార చట్టాలు,శిక్షల అమలు,భవిష్యత్ జీవితంపై విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని అధికారులకు వివరించారు.ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలల్లో బాలురకు ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తే ఇలాంటి కేసులను తగ్గించడం మాత్రమే కాకుండా బాధితులకు త్వరితగతిన న్యాయం అందించవచ్చని సమావేశంలో ఎస్పీ వెల్లడించారు. డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ అథారిటీ కార్యదర్శి బి.రాజేందర్, డిఎస్పీ మల్లయ్య స్వామి, కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, ఆర్ఎంఓ డాక్టర్ చైతన్య, డిప్యూటీ డీఎంహెచ్ఓ ప్రసాద్,డిస్ట్రిక్ట్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ అధికారి స్వర్ణలత,డీఈఓ నాగలక్ష్మి,ఐటి సెల్ ఇన్స్పెక్టర్ రాము,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు,జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్,చైల్డ్‌లైన్,సఖి,స్వధార్ సెంటర్లు,ఉమెన్ హబ్ ప్రతినిధులు, భరోసా సెంటర్ బృందం,ఇతర సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# భీంగల్ అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉంది.

## మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ మున్సిపాలిటీ (నేటిశుభోదయ)ఫిబ్రవరి 19.: భీంగల్ పట్టణ కేంద్రంలోని నా.జీ ఫంక్షన్ హాల్ లో జరిగిన పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి 4 వార్డుల్లో గెలిపించిన ఓటర్లకు, అలాగే మిగత 8 వార్డుల్లో బీఆర్ఎస్ కు ఓటు వేసిన ప్రజలందరికీ స్థానిక ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భీంగల్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని, ఆ అభివృద్ధిని చూసి ప్రజలు మున్సిపాలిటీలో తమను గెలిపిస్తారని ఆశించామని ఎమ్మెల్యే తెలిపారు. కానీ ప్రజలు ఆశించిన స్థాయిలో తమపై దయ చూపలేదన్నారు. అయినప్పటికీ ప్రజల తీర్పును తాము శిరసావహిస్తున్నామని, విజయం వచ్చిన, అపజయం వచ్చిన బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు ప్రజల పక్షానే నిలబడుతుందని స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యేగా తాను, గెలిచిన మరియు ఓడిన కౌన్సిలర్ అభ్యర్థులం అందరం కలిసి భీంగల్ అభివృద్ధి కోసం ఇక ముందు కూడ కృషి చేస్తామన్నరు. బీఆర్ఎస్ హయాంలోనే భీంగల్ మున్సిపాలిటీలో జరిగిన అభివృద్ధి గత ప్రభుత్వంలో తమ శక్తి మేర భీంగల్ కు నిధులు తీసుకొచ్చి ఎన్నో అభివృద్ధి పనులు చేశమని ఎమ్మెల్యే అన్నారు. ?పట్టణంలోని 80 శాతం గల్లీల్లో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం. ?రెండున్నర కిలోమీటర్ల మేర మెయిన్ రోడ్లకు సెంట్రల్ లైటింగ్, డివైడర్లతో నాలుగు లైన్లు రహదారుల నిర్మాణం, బ్రహ్మాండమైన పార్కుల నిర్మాణం, ఓపెన్ జిమ్ ల ఏర్పాటు. 40 కోట్ల రూపాయలతో 100 పడకల ఆసుపత్రి మంజూరు. 6 కోట్ల రూపాయలతో నూతన మార్కెట్ నిర్మాణం. మూతపడిన భీంగల్ బస్ డిపోను తిరిగి తెరిపించడం. హిందూ, ముస్లిం, క్రిస్టియన్ల శ్మశాన వాటికల అభివృద్ధి. 72 లక్షలతో ?మైనారిటీల కోసం (ఈద్గ, మదర్స, షాదీఖాన) క్రిస్టియన్ చర్చిల కోసం 60 లక్షలు రూపాయలు, ప్రముఖ గుడిలకు 60లక్షల రూపాయలతో, ?లింబాద్రి గుట్ట దేవస్థానం కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామన్నరు. తాము మంజూరు చేసి ప్రారంభించిన పలు అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం మరియు కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లు వెంటనే పూర్తి చేయలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ?ఇప్పటికే 80 శాతం పూర్తయిన 100 పడకల ఆసుపత్రి నిర్మాణన్ని వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి.

### 70శాతం పూర్తయిన మార్కెట్ నిర్మాణన్ని వేగవంతం చేయలి.

ఇటీవల మళ్ళీ మూతపడిన భీంగల్ బస్ డిపోను వెంటనే తెరిపించి, బస్సులను పునరుద్ధరించాలి. ?సీసీరోడ్లు, బీటీ రోడ్లు, డ్రైనేజీల కోసం గతంలోనే 11.5 కోట్లు రూపాయల మంజూరు చేశామని, ఎన్నికల కోడ్ వల్ల ఆగిన ఆ పనులను గెలిచిన కాంగ్రెస్ కౌన్సిలర్లు బాధ్యత తీసుకొని వెంటనే పూర్తి చేయించాలి. అని ఎమ్మెల్యే అన్నారు. ?ప్రతిపక్షంగా ప్రజల పక్షాన పోరటం ఆగదు. ప్రతిపక్ష పార్టీగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేలా పోరటం చేస్తూనే ఉంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. భీంగల్ ప్రజల కోసం పని చేయలన్నదే తమ తపన అని, తమపై నమ్మకం ఉంచి ఓట్లు వేసిన ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటామని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు.

## దేశం కోసం వీరోచితంగా పోరాటం చేసిన యోధుడు ఛత్రపతి శివాజీ

**- తలసాని శ్రీనివాస్ యాదవ్**

**ఘనంగా ఛత్రపతి శివాజీ 396వ జయంతి వేడుకలు.**




నేటి శుభోదయ సికింద్రాబాద్ జిల్లా ప్రతినిధి సాయి ; దేశం కోసం వీరోచితంగా పోరాటం చేసిన యోదుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని మాజీ మంత్రి, సనత్నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ స్మరించుకున్నారు. ఛత్రపతి శివాజీ 396వ జయంతి సందర్భంగా రాంగోపాల్పేట్ డివిజన్ పరిధిలో జనరల్ బజార్లో



గురువారం తెలంగాణ గోల్డ్ అండ్ సిల్వర్ రిఫైనరీస్ అసోసియేషన్ అధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న తలసాని శ్రీనివాస్ యాదవ్ ముందుగా శివాజీ విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..... నేటి యువతకు ఛత్రపతి శివాజీ ధైర్య సాహసాలు, దేశభక్తి స్ఫూర్తిగా నిలుసా బియన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు చీర సుచిత్ర శ్రీకాంత్, అతెల్లి అరుణ శ్రీనివాస్ గౌడ్, కొషికే కిరణ్మయికిషోర్, అతెల్లి మల్లిఖార్జున్ గౌడ్, అసోసియేషన్ అధ్యక్షులు ప్రకాష్ పాటిల్, జనరల్ బజార్ అండ్ పాట్ మార్కెట్ గోల్డ్ అండ్ సిల్వర్ మెల్డర్స్ అండ్ రిఫైనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బోస్లే ఆనంద్ పాటిల్, కార్యదర్శి విశాల్ దేశాయ్, సంయుక్త కార్యదర్శి సురేష్ పాటిల్, సభ్యులు ప్రవీణ్ పాటిల్, ప్రవీణ్ గైక్వాడ్, సురేష్ బోస్లె తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గం కోసం మా ప్రజలు ఎందుకు నష్టపోవాలి

### రేడియల్ రోడ్డు భూనిర్వాసితులకు భూమికి భూమినే ఇవ్వాలి:నర్కూడ గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్.

### రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి.




రాజేంద్రనగర్,ఫిబ్రవరి19(నేటి శుభోదయ):కోత్వాల్ గూడ నుంచి కొడంగల్ వరకు నిర్మించనున్న రేడియల్ రోడ్డుకు భూసేకరణలో భాగంగా శంషాబాద్ మండల పరిధిలోని నర్కూడ గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంణంలో గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ అధ్యక్షతలో గ్రామసభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకటరెడ్డి,శంషాబాద్ సహసీల్దార్ రవీందర్ దత్ ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్డీవో వెంకటరెడ్డి మాట్లాడుతూ..రేడియల్ రోడ్డు భూనిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం అందరికి ప్రభుత్వం సరియైన న్యాయం చేస్తుందని ప్రజలకు వివరించారు.దీనికి ఎవరైన అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా ఇవ్వాలి అనంతరం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.నర్కూడ గ్రామ ప్రజలు మాకు తీవ్రంగా అన్యాయం




జరుగుతోంది మాకు భూమికి బదులుగా మరోచోట భూమిని ఇవ్వాలి లేదంటే మేము భూమిని ఇవ్వమని తెగేసి చెప్పారు.ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ..నర్కూడ గ్రామ రైతులు ప్రజలకు ఈ రేడియల్ నిర్మాణం వల్ల తీవ్రంగా నష్టం జరుగుతుంది అందుకని భూమికి భూమిని ఇచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.అమ్మపల్లి రెవెన్యూలో సర్వేనెంబర్ 19లో ముడువందల ఎకరాల ప్రభుత్వ సీలింగ్ భూమిని ఈ నిర్వాసితులకు కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి,శంషాబాద్ మాజీ జెడ్పీటీసీ భూర్కుంట సతీష్,శంషాబాద్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్,సీపీఎం జిల్లా నాయకులు నీరటి మల్లేష్ లు భూనిర్వాసితులకు మదత్తుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పట్లోళ్ల కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ..గోరంత సమస్యని కొండంత చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధోరణి వుందన్నారు.ఈమస్య నర్కూడ గ్రామమే కాదు కొత్వాల్ గూడ నుంచి రామాంజపూర్ వరకు రైతులు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వీరికి ప్రభుత్వం సరియైన న్యాయం చేసేవరకు భూ సేకరణ చేపట్టకూడదని ఆయన డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గం కొడంగల్ అభివృద్ధి కోసం మారైతులు ఎందుకు నష్టపోవాలని ప్రశ్నించారు.ఈ రేడియల్ రోడ్డు వల్ల ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేకుండా...వారికి ఎంతో నష్టం జరుగుతుంది.శంషాబాద్ నుంచి షాబాద్ వరకు ఉన్న రోడ్డును 100 ఫీట్లకు విస్తరిస్తు పనులు జరుగుతుండగా ఈ రోడ్డు అవసరం ఎవ్వరికి అవసరమో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు జవాబు చెప్పాలని అన్నారు.మార్కెట్ వాల్యూ కోట్లకు పెంచి అప్పుడు భూసేకరణ చేపట్టండి రైతులు ఒప్పుకుంటరు వారికి న్యాయం జరుగుతుందని అన్నారు.భూసేకరణ చట్టంలో జలాశయాలను ధ్వంసం చేయాలని లేదు ఇక్కడ నర్కూడ గ్రామంలో మూడు గొలుకట్టు జలాశయాల మీదుగా ఈ రేడియల్ అలైన్మెంట్ వుంది మరి హైడ్రాకు ఇది వర్తించదా అని ప్రశ్నించారు.అధికారులకు విజ్ఞప్తి చేసేదేమిటంటే ఇక్కడ రైతులకు భూమికి భూమిని ఇచ్చిన తరువాతే భూసేకరణ చేపట్టాలి ఈ ఉదతం అసెంబ్లీ వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు.పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి ప్రతిఘటిస్తామన్నారు.




ప్రభుత్వం వద్ద రైతుబందు కు డబ్బులు లేవు కానీ భూసేకరణకు ఎక్కడ నుంచి వస్తాయని అన్నారు.ఇక్కడ ప్రజలకు ఎలాంటి రాజకీయ అంశాలు లేదు అందరికీ సమ న్యాయం జరగాలంటే ఉద్దేశంతోనే అందరు ఏకంగా పోరాటం చేస్తున్నారు.న్యాయం జరిగే వరకు ప్రభుత్వ అధికారులు మళ్లి భూసేకరణకు రావద్దని తీవ్రంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నర్కుడ గ్రామ ప్రజలు పాలక మండలి పాల్గొని అధికారులకు ఫిర్యాదులు సమర్పించారు.

## శభాష్ తుమ్మల జీ

### తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ శాఖ నైస్ వెరీ గుడ్



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు రాహుల్ కితాబునిచ్చారు. తెలంగాణ అభివృద్ధి విజన్ ని మరింత వేగవంతం చేయాలని సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర క్యాబినెట్ సహచరులు రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులతో గురువారం న్యూఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పనితీరుపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ కితాబు ఇచ్చారు. తుమ్మల జీ ఓకే వ్యవసాయ శాఖ పెర్ఫార్మెన్స్ నైస్ గుడ్ అని స్పష్టంగా తెలిపారు. ఈ సమావేశంలో ఏఐసిసి అధ్యక్షులు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత సి మల్లికార్జున్ ఖర్గే, రాష్ట్ర కాంగ్రెస్ అగ్ర నాయకులు ఉన్నారు.

## ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం మధుర నగర్ గొల్లగూడెం రోడ్డు నందు గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, జిజెసి మధిర 1969 నుంచి 1971 ఇంటర్ బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం గురువారం అంగ రంగ వైభవంగా నిర్వహించారు. వేదిక సివిఆర్ హాల్ నందు గొల్లగూడెం రోడ్



ఖమ్మం నందు అంగరంగ వైభవంగా నిర్వహించి గత స్మృతులను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ రామారావు, బోదేపూడి వీరయ్య, డి నాగేశ్వరరావు, వంగూరి వెంకటేశ్వరరావు, ఐతం రవికుమార్, ఎస్ రామకృష్ణ రెడ్డి, మందడపు శేషగిరిరావు, తాళ్లూరి మంగపతి రావు , బ్రహ్మదేవర బుచ్చయ్య ఆత్మీయ సమ్మేళనందు సుదూర ప్రాంతం నుంచి వచ్చిన మిత్రులకు అభినందనలు తెలియపరిచారు.

## విద్యుత్ సంస్థలో అవినీతిపై ప్రభుత్వం ఉక్కుపాదం

### 8 మంది ఇంజినీర్ల సస్పెన్షన్

హైదరాబాద్, నేటి శుభోదయ ::: దక్షిణ మండల విద్యుత్ సంస్థలో అవినీతి ఆరోపణలపై తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణల నేపథ్యంలో మొత్తం 8 మంది ఇంజినీర్లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. విజిలెన్స్ విచారణలో అవినీతి ఆరోపణలు నిజమని తేలడంతో ఈ చర్యలు తీసుకుంది. ఈ ఘటన విద్యుత్ శాఖలో తీవ్ర చర్చకు దారి తీసింది. ప్రజలకు సేవలందించే కీలక విభాగంలో అవినీతి చోటుచేసుకోవడం ఆందోళనకరంగా మారింది.

**అవినీతిపై ఫిర్యాదులు**

విద్యుత్ శాఖలో అవినీతి జరుగుతోందన్న ఆరోపణలపై కొంతకాలంగా అనేక ఫిర్యాదులు అందాయి. మొత్తం 150కు పైగా ఫిర్యాదులు అందిన నేపథ్యంలో విజిలెన్స్ అధికారులు సమగ్ర విచారణ చేపట్టారు. ఈ విచారణలో భాగంగా అధికారులు పలు ఆధారాలను సేకరించారు. ఫిర్యాదుల్లో పేర్కొన్న అంశాలను పరిశీలించి సంబంధిత ఇంజినీర్ల పాత్రను గుర్తించారు. ఈ విచారణలో అవినీతి జరిగినట్లు స్పష్టమైన ఆధారాలు లభించాయి.




**డిజిటల్ మార్గాల్లో లంచాల స్వీకరణ**

విజిలెన్స్ విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇంజినీర్లు ఫోన్ పే, గూగుల్ పే వంటి డిజిటల్ చెల్లింపు మార్గాల ద్వారా లంచాలు తీసుకున్నట్లు అధికారులు గుర్తించారు. సాధారణంగా నగదు రూపంలో జరిగే లంచాల స్థానంలో డిజిటల్ చెల్లింపులను ఉపయోగించడం గమనార్హం. సేవలు అందించేందుకు, ఫైళ్లను త్వరగా పరిష్కరించేందుకు, కొత్త కనెక్షన్లు ఇచ్చేందుకు 8 మంది అధికారులు లంచాలు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. డిజిటల్ చెల్లింపుల ద్వారా జరిగిన లావాదేవీలను అధికారులు సాంకేతికంగా పరిశీలించి ఆధారాలు సేకరించారు. సస్పెండ్ అయిన వారిలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్లు (ఏడిఈ) , అసిస్టెంట్ ఇంజినీర్లు (ఏఈ), సబ్ ఇంజినీర్లు ఉన్నారు. మొత్తం 8 మంది అధికారులపై సస్పెన్షన్ వేటు పడింది. వారిపై మరింత శాఖాపరమైన విచారణ కూడా చేపట్టే అవకాశం ఉంది.

**ప్రభుత్వం కఠిన వైఖరి**

అవినీతి విషయంలో తెలంగాణ సర్కార్ కఠిన వైఖరి అవలంభిస్తోంది. ప్రజలకు సేవలందించే ప్రభుత్వ శాఖల్లో అవినీతి సహించమని ప్రభుత్వం స్పష్టం చేసింది. అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఈ కేసులో మరికొందరి పాత్ర కూడా ఉండే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో మరిన్ని చర్యలు తీసుకునే అవకాశం ఉంది. విద్యుత్ శాఖలో పారదర్శకత పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచాలు డిమాండ్ చేస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని అధికారులు సూచిస్తున్నారు. అవినీతి నిర్మూలనకు ప్రజల సహకారం అవసరమని తెలిపారు.

## వార్డు అభివృద్ధి తన ప్రధాన లక్ష్యం

### అర్ధ సుధాకర్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్



నేటి శుభోదయ వికారాబాద్ 19 ఫిబ్రవరి : వికారాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో 10వ వార్డు అనంతగిరిపల్లి నుంచి విజయం సాధించిన సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ మరియు వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి వార్డు ప్రజలతో ఆనందాన్ని పంచుకున్నారు. తనపై విశ్వాసం ఉంచి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతగా ఆయన ఇంటింటికి వెళ్లి స్వీట్ బాక్స్‌లు పంపిణీ చేస్తూ ప్రజలను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వార్డు అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ తాగునీరు, రోడ్లు, మురుగునీటి పారుదల వంటి ప్రాధాన్య సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సహకారంతో పారదర్శకంగా సేవలు అందిస్తూ అనంతగిరిపల్లిని ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దాలని సంకల్పం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొని అర్ధ సుధాకర్ రెడ్డిని అభినందిస్తూ తమ మద్దతు తెలిపారు.

## మాద్వార్ లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



నారాయణఖేడ్ ఫిబ్రవరి 19 నేటి శుభోదయ ప్రతినిధి: ఖేడ్ మండల పరిధిలోని మాద్వార్ గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచే గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామ ప్రధాన వీధుల్లో కాషాయ పతాకాలు ఎగురవేయడంతో పాటు శివాజీ మహారాజ్ చిత్రపటాలను అలంకరించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు యువత గ్రామంలో ర్యాలీ నిర్వహించి దేశభక్తి నినాదాలతో గ్రామాన్ని మారుమోగించారు. సందర్భంగా శివాజీ మహారాజ్ విగ్రహానికి మరియు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం భక్తిగీతాలు, దేశభక్తి గీతాలతో కార్యక్రమం మరింత ఉత్సాహభరితంగా కొనసాగింది. గ్రామ పెద్దలు, ప్రముఖులు శివాజీ మహారాజ్ జీవిత చరిత్రను వివరంగా వివరిస్తూ ఆయన ధైర్యసాహసాలు, పరిపాలనా నైపుణ్యం, ప్రజాస్వామ్యపరమైన ఆలోచనలను గుర్తుచేశారు. శివాజీ మహారాజ్ చిన్ననాటి నుంచే స్వరాజ్య స్థాపన లక్ష్యంగా తీసుకుని ఎలా పోరాటం ప్రారంభించారో, మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా ధైర్యంగా యుద్ధాలు సాగించి మరాఠా సామ్రాజ్యానికి పునాది వేశారో వివరించారు. హిందూ ధర్మ పరిరక్షణ, మహిళల గౌరవం, ప్రజల భద్రత, సమర్థమైన కోటల నిర్మాణం వంటి అనేక విషయాల్లో ఆయన చూపిన దూరదృష్టిని కొనియాడారు. ఈ సందర్భంగా యువతకు శివాజీ మహారాజ్ జీవితం ఆదర్శంగా నిలవాలని, దేశభక్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామంలోని చిన్నారులు శివాజీ వేషధారణలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. మొత్తంగా మాద్వార్ గ్రామంలో నిర్వహించిన ఈ జయంతి ఉత్సవాలు గ్రామస్థుల ఐక్యతను ప్రతిబింబిస్తూ విజయవంతంగా ముగిశాయి. దేశభక్తి నినాదాలతో, జై శివాజీ నినాదాలతో గ్రామం మారుమోగింది.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620